నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
8-2-2024
పేజీలు7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# ఏపీ ప్రభుత్వం ఏమీ అడగలేదు

**- పలాస జీడి రైతుల సమస్యలపై ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్రం**
**- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడిన ఎంపీ**
**- దిగుమతి సుంకం పెంచి, జీడి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్**



**శ్రీకాకుళం ఫిబ్రవరి 7 మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఉద్దానం-పలాస జీడి రైతులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి వినతులు రాలేదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. నష్టాల అంచున ఉన్న పలాస జీడి రైతుల సంక్షేమంపై వైసీపీ ప్రభుత్వ ప్రతిపాదనలు తెలియజేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లోక్‌సభలో కోరారు. దీనిపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి మానసుఖ్ మాండవీయ.. బుధవారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. రైతులను ప్రత్యేకంగా ఆదుకోవడం, దిగుమతి సుంకం పెంపు, జీడి పరిశోధన బోర్డు ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి నివేదికలు అందలేదని వెల్లడించారు. స్పందించిన ఎంపీ.. రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. జీడి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు.

**ఆదుకోవడానికి చర్యలివే..**

శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం-పలాస ప్రాంతంలో ఏటా వేలాది ఎకరాల్లో జీడి తోటలు సాగు చేస్తున్నారని ఎంపీ రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ఈ పరిశ్రమపై ప్రత్యేకంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నాంన్నారు. అయితే మిగతా 2లో

## మార్చి 1 నుంచి జరిగే..
# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-పరీక్షలకు 82679 మంది విద్యార్థులు-ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 150 కేంద్రాలు ఏర్పాటు**
**-విద్యార్థుల సందేహాలకు 0891- 2567561 హెల్ప్ లైన్ నెంబర్-ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ తనిఖీ అధికారి పి.మురళీధర్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మార్చి 1 నుండి 15 వరకు ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయని ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ తనిఖీ అధికారి పి. మురళీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 11 నుంచి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలు , మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ థియరి పరీక్షలు జరగనున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం థియరి పరీక్షలకు 40,873 మంది విద్యార్థులు, ద్వితీయ సం.రంకు 41,806 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ప్రాక్టీకల్స్ కు 32,982 మంది ఎం.పి.సి విద్యార్థులు, 4,945 మంది బైపిసి విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. థియరి పరీక్షల కొరకు 93 పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్స్ కు 150 కేంద్రాలను సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు. థియరి మిగతా 2లో



# విశాఖలో నాకాబందీ ఉధృతం

**8.5కోట్ల విలువైన బంగారం, వెండి స్వాధీనం చేసుకున్న దువ్వాడ పోలీసులు**
**మరో చోట 20కేజీల గంజాయి స్వాధీనం**
**మీడియాతో డీసీపీ-2సత్యనారాయణ**



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విశాఖ పోలీసులు నాకాబందీని ఉధృతం చేశారు. అనుమానుతుల్ని ప్రశ్నిస్తూనే ఆకతాయిలపై నిఘా ఉంచారు. ఈ సందర్భంగా మంగళవారం దువ్వాడ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి అక్రమంగా తరలిపోతున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అగనంపూడి సిగ్నల్ పాయింట్ ప్రాంతంలో రాత్రి 12గంటలు దాటాక నాకాబందీలో భాగంగా పోలీసులు వాహనాల్ని తనిఖీ చేస్తుండగా ఓ బొలేరో వాహనంపై అనుమానం వచ్చింది. కాకినాడకు చెందిన బంగారం వ్యాపారులు విశాఖలోని మురళీనగర్‌కు చెందిన సీక్వెన్స్ లాజిస్టిక్ కొరియర్స్ అనే సంస్థ ద్వారా కొన్నాళ్లగా కొరియర్ లావాదేవీలు నడుపుతున్నారు. బంగారం, వెండి వస్తు సామగ్రిని ఈ సంస్థ ద్వారా విమానాల్లో ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటారు. అయితే మంగళవారం నాటి తనిఖీల్లో సరైన పత్రాలేవీ లేకుండా 14కేజీల బంగారం, 13.5కేజీల వెండి వస్తు సామగ్రి ఈ బొలేరో వాహనంలో తరలిపోతుండడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ విషయమై స్థానిక డీసీపీ ఎం.సత్యనారాయణ బుధవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిరచారు. వాహనాల తనిఖీల్లో భాగంగా 14.47కేజీల బంగారం, 13.314కేజీల వెండి స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ మార్కెట్ ధర ప్రకారం కనీసం రూ.8.5కోట్లుంటుందని స్పష్టం చేశారు. మరోచోట 20కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తనిఖీల్ని ముమ్మరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సౌత్ ఏసీపీ టి. త్రినాథ్, దువ్వాడ సీఐ ఎర్రం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు

# జైల్లో ఖైదీ అనుమానాస్పద మృతి

**మెజిస్టీరియల్ విచారణ చేపట్టాలన్న మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు**



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :**కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీ కోడా పోతన్న(45) అనుమానాస్పదంగా మృతి చెందారు. మరో 3 రోజుల్లో బెయిల్ పై విడుదల కావాల్సిన వ్యక్తి మృతిచెందడంపై తీవ్ర అనుమానాలు తలెత్తుతున్నాయి. ఊహించని ఈ సంఘటనపై కుటుంబీకుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అల్లూరి సీతారామ రాజు జిల్లా పెదబయలు పిఎస్ పరిధిలో గంజాయ్ కేసులో 2023 జూలై 23న పోతన్న అరెస్టయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. పోతన్నను జైల్లో కొట్టి చంపారంటూ కుటుంబ సభ్యులు , గిరిజన సంఘాల నేతల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని శరీరంపై కొట్టిన గాయాలుండడంతో ఆరోపణలకు బలం చేకూరుతోంది. మృతదేహాన్ని బుధవారం కేజీహెచ్ మార్చురీకి తలరించారు. సంఘటనపై కేజిహెచ్ కు చేరుకున్న బిఎస్పీ నేత , పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, పలువురు బిఎస్పీ నేతలు ఆందోళన నిర్వహించారు. మృతుని మిగతా 2లో

## పార్లమెంటులో అగనంపూడి టోల్‌ప్లాజా
# ఎత్తేయాలన్న ఎంపీ జీవీఎల్

**త్వరలో తొలగిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ**



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్ :** విశాఖ ప్రజలకు అధిక భారమైన అగనంపూడి టోల్ ప్లాజా తొలగింపునకు పార్లమెంట్లో బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ త్వరలో తొలగిస్తామని హామీనిచ్చారు. కేవలం ఈ ఏడాదిలోనే హైవేలకు రూ. 50 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ జీవీఎల్ అభినందనలు తెలిపారు. విశాఖపట్నం సిటీ పాత జాతీయ రహదారిపై ఉన్న అగనంపుడి ప్లాజా వలన స్థానిక ప్రజలపై కొన్ని సంవత్సరాలుగా అధిక భారం పడుతుందని, సబ్బవరం మరియు అనకాపల్లి మధ్య కొత్త జాతీయ రహదారిని ఇప్పటికే నిర్మించినప్పటికీ అగనంపూడి టోల్ ప్లాజా తీసివేయనందు వల్ల విశాఖ ప్రజలపై అదనపు భారం పడుతున్నదన్నారు. కనీసం స్థానిక ప్రజలకు కూడా మిగతా 2లో

## సీఎం పర్యటన నేపథ్యంలో
# యాంపీ థియేటర్ను పరిశీలించిన కలెక్టర్

**ఏయూ వీసీ, రిజిస్ట్రార్, జీవీఎంసీ కమిషనర్, ఏడీసీపీ, ఏడీసీలతో చర్చ**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ :**ఆడుదాం - ఆంధ్ర రాష్ట్రస్థాయి క్రీడాపోటీల ముగింపు వేడుకల సందర్భంగా ఈ నెల 13వ తేదీన విశాఖకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో ఆంధ్రా యూనివర్శిటీలోని కె.వి. గోపాలస్వామి యాంపీ థియేటర్ను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఏయూ వీసీ కార్యాలయ సమీపంలో ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటర్ను ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీసు ఏడీసీపీ మణికంఠ, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్‌లతో మిగతా 2లో

## కూడళ్ళ ట్రాఫిక్ నియంత్రణ
# సాంకేతికత వాడాలి

**-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



**అనకాపల్లి, జనవరి 7, మేజర్ న్యూస్:**ఆధునిక సాంకేతికత ఎక్కువగా ఉపయోగిస్తూ వాహనాల రద్దీ నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గుండా వెళున్న జాతీయ రహదారి లో ఎక్కువ ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ముందస్తు భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. అనకాపల్లి అచ్యుతాపురం రహదారి అభివృద్ధి వేగంగా చేపట్టాలన్నారు. అచ్యుతాపురం- రాంబిల్లిబీ అచ్చుతాపురం- ఎలమంచిలి రోడ్లను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆనందపురం- అనకాపల్లి అనకాపల్లి- రాజమండ్రి జాతీయ రహదారుల్లో కొక్కిరాపల్లి రేగుపాలెం లంకెలపాలెం పులపర్తి పురుషోత్తపురం ఉమ్మలాడ నరసింగపల్లి పులపర్తి ప్రాంతాలలో సిగ్నల్స్ లైటింగ్ మరింత మెరుగు పరచాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ లను ఉపయోగించేలా అందరికీ అవగాహన కలిగించాలన్నారు. ప్రతి కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి విజయ భాస్కర్ జిల్లా రవాణా అధికారి ప్రకాశరావు డిఎంహెచ్వో డాక్టర్ ఎ హేమంత్ డి ఆర్ డి ఎ పి డి శశచీదేవి జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్ అనకాపల్లి పరవాడ డీఎస్పీలు సుబ్బరాజు సత్యనారాయణ డిపిటిఓ కే. పద్మావతి ఆర్ అండ్ బి ఈ. ఈ. రమేష్, ఎన్. హెచ్. ఏ. ఐ. అధికారులు, ఎంవి ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు సందర్శించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

పాడేరు, ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ :తాహశీల్దారులు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కొత్తగా బదిలీపై వచ్చిన పాడేరు డివిజన్ 11 మండలాల తాహశీల్దారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొంటున్న అభ్యర్థుల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. మీడియాలో ప్రచురిస్తున్న ప్రకటనలు, కరపత్రాలు, గోడ పత్రికలు, ప్రసార మాధ్యమాలలో ప్రకటనలను తప్పని సరిగా పరిశీలించి ఖర్చులను గుర్తించి నమోదు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలను తాహశీల్దారులు పరిశీలించి నివేధించాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేసారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. జోనల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన, ఐటిడి ఏ వి. ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎస్డీసిలు పి. అంబేద్కర్, వి.వి. ఎస్. శర్మ, 11 మండలాల తాహశీల్దారులు, డిప్యూటీ తాహశీల్దారులు పాల్గొన్నారు.



# అప్పుడు అక్రమం.. ఇప్పుడు సక్రమం..

**కొట్టిన వారికే పట్టాలు.**
**తొలగించిన ఇళ్లకే ఎల్పీసీలు.**
**రెవెన్యూలో అధికార పార్టీ నాయకుల హవా!**

అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: మండలంలోని అక్కిరెడ్డిపాలెం పంచాయతీ తారకరామా కాలనీ శివారు మారెడుపూడి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 353, 357 లలో గల ప్రభుత్వ భూమిలో ఆక్రమణ అంటూ తహశీల్దార్ గంగాధర్ అధ్యక్షతన పోలీసుల సహాయంతో ఆక్రమణలు తొలగించి నేటికీ సరిగా వారం రోజులు గడవకముందే అదే ఆక్రమణదారుల పేరుతో ఆదివారం 56 ఎల్పీసీలు ఎలా మంజూరు చేసారని మాజీ మండల ఉపాధ్యక్షులు అక్కిరెడ్డి రమణబాబు ప్రశ్నించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్పందన ఫిర్యాదు ఆధారంగా ఆక్రమణలు తొలగించి అదే భూమిలో ఆక్రమణదారుల పేరున ఎల్పీసీలు ఎలా మంజూరు చేశారని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారికి 20 నుంచి 25 పేరులు ఎలా వచ్చాయని, మిగిలిన అర్హులేవరూ లేరా అని అన్నారు. గ్రామంలో ఎంతో మంది అర్హులు ఉన్నప్పటికీ వైసీపీ నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ఎల్పీసీలు మంజూరు చేయడం జరిగిందని ఆరోపించారు. 9 నెలలుగా పోరాటం చేస్తే తొలగించి వారం గడవక ముందే ఇప్పుడు వారి పేర్ల మీద ఎల్పీసీలు పుట్టించారంటే అధికార పార్టీ నాయకుల భూదాహం, లంచగొండితనం, అధికారులతో ఆటలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గోపాలపురం టీడీపి నాయకులు కరణం రమణ మాట్లాడుతూ గోపాలపురం సర్వే నంబర్ 111 లో వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా ఆక్రమణలు చేస్తున్నారని అన్నారు. జనవరి 5 వ తేదీన జిల్లా రెవెన్యూ అధికారి ఫిర్యాదు చేస్తే వెంటనే డివిజనల్ రెవెన్యూ అధికారి ఎండార్స్ మిగతా 2లో



## ఎన్నికల యాప్స్ విషయంలో
# భద్రత, గోప్యత ముఖ్యం

**యాప్స్ వినియోగానికి రెండు బృందాలను ఏర్పాటు చేయాలి**
**శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**



**విజయనగరంబ్యూరో, ఫిబ్రవరి 07 మేజర్ న్యూస్:**వివిధ రకాల ఎన్నికల యాప్స్, ఆన్‌లైన్ అప్లికేషన్స్ వినియోగంలో తప్పనిసరిగా భద్రత, గోప్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఐటికి సంబంధించిన అంశాల్లో సమయపాలన, భద్రతతోపాటు, ఖచ్చితమైన సమాచారం అందించాలని సూచించారు. జిల్లా స్థాయి ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటి అప్లికేషన్స్‌కి సంబంధించిన కార్యకలాపాలపై బుధవారం పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించి సిపిఓ పి.బాలాజీ, డిఐఓ ఆర్.నరేంద్ర మాష్టర్ ట్రైనీలుగా వ్యవహరించి శిక్షణ ఇచ్చారు. వెబ్ కాస్టింగ్, ఇవిఎంల మిగతా 2లో

# విశాఖలో దారుణం

**ఆరేళ్ల బాలికపై మైనర్ బాలుడి అత్యాచారం**



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : విశాఖలో బుధవారం మరో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల వయస్సున్న బాలికపై 14ఏళ్ల బాలుడు మూర్ఖంగా జులుగా మిగతా 2లో

## ఉత్తరాంధ్రలో 'వెలమ'లకు
# 3 ఎంపీ, 13 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

**రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి**
**వెలమ సంక్షేమ సంఘం( సెంట్రల్ ఆర్గనైజేషన్) డిమాండ్**



2లో

# ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించాలి

**త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో శిక్షణ**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ చెప్పారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికలు - 2024లకు సంబంధించి (ఎఎల్ఎంటి) మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ తరగతులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కు ముందుగా మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వివి పేడ్స్, ఈవిఎంలు, తదితర వాటిపై వివరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఎన్నికల విధులపై నిర్లక్ష్యంగా ఉండకూడదని స్పష్టం చేశారు. త్వరలోనే నియోజక వర్గాల వారీగా శిక్షణ ఇస్తామన్నారు. ఇవిఎంలు, బ్యాలెట్ యూనిట్, తదితర వాటిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణా తరగతులకు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. మెప్మా

# ఏపీ ప్రభుత్వం ఏమీ అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి వైపరీత్యాలు, సరైన మద్దతు ధర లేకపోవడంతో ఏటా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు చేపట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. విదేశాల నుంచి జీడిపప్పు దిగుమతిపై సుంకాన్ని 5శాతానికి పెంచాలని తాను ఇది వరకే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరినట్లు తెలిపారు. దీనివల్ల స్థానిక ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అలాగే పలాసలో జీడిపప్పు పరిశోధన బోర్డు ఏర్పాటు చేస్తే చీడపీడల నుంచి రక్షించకొని, అధిక దిగుబడులు సాధించుకునే వీలుంటుందన్నారు. అదనపు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఈ పరిశ్రమను అన్ని విధాలా ఆదుకోవచ్చని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం నిస్తేజాన్ని వదిలి, జీడి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 09.00గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు, ప్రాక్టికల్ పరీక్షలు ఆయా రోజులలో ఉదయం, మధ్యాహ్నం జరుగుతాయని వివరించారు. విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

విద్యార్థుల సందేహాల నివృత్తికి 0891- 2567561 హెల్ప్ లైన్ ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సందేహాలు ఉంటే నివృత్తి కొరకు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 0891- 2567561 హెల్ప్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికీ తప్పనిసరిగా హాల్‌టికెట్ మంజూరు చేయాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రత్యేక రుసుం వసూలు చేయరాదన్నారు. ఎవరైనా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఇఓ ఎల్. చంద్రకళ, డిఎంహెచ్ఓ, ఏపిఈపిడిసిఎల్, ఏపీఎస్ఆర్టిసి, పోస్టల్, పోలీస్, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో అగనంపూడి టోల్‌ప్లాజాఎత్తేయాలన్న ఎంపీ జీవీఎల్

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి మినహాయింపు లేదని, ఫలితంగా వారు నిత్యం చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. వీలైనంత త్వరగా చర్యలు చేపట్టి అగనంపూడి టోల్ ప్లాజా ను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సమాధానం చెబుతూ యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి నిబంధనలను అనుసరించి కాంట్రాక్టర్ కు టోల్ ప్లాజా మంజూరు చేయబడిందని, నిబంధనలను అనుసరించి అతనికి ఉన్న కాలపరిమితి ముగియడానికి ముందే దీన్నీ తొలగించినట్లయితే భారీ స్థాయిలో నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. కానీ జీవీఎల్ లేవనెత్తిన అంశము సహేతుకమైనందువల్ల స్థానిక ప్రజలు ఈ భారాన్ని భరించడం సరి కాదన్నారు. అందుకే వీలైనంత తొందరగా ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపి స్థానిక ప్రజలపై పడే భారాన్ని తొలగిస్తామని హామీనిచ్చారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో యాంపీ థియేటర్ను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి బుధవారం పరిశీలించారు. అక్కడున్న పరిస్థితులను సమీక్షించారు. ఆడుదాం - ఆంధ్ర ముగింపు వేడుకల సందర్భంగా పీఎం పాలెంలోని ఏసీఏ క్రికెట్ స్టేడియం, ఏయూలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో ఓపెన్ ఎయిర్ థియేటర్లో ఉన్న పరిస్థితులను ఆయన గమనించారు. థియేటర్ సామర్థ్యం, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, సభ ఏర్పాటు తదితర అంశాలపై ఏయూ వీసీ, రిజిస్ట్రార్, జీవీఎంసీ కమిషనర్, పోలీసు ఏడీసీపీ, ఏడీసీలతో కాసేపు చర్చించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని విధాలుగా థియేటర్ అనువైనదా కాదా అనే అంశాలపై కలెక్టర్ సమీక్షించారు

# జైల్లో ఖైదీ అనుమానాస్పద మృతి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యులను పరామర్శించిన గిరిజనసంఘం నేతలు, మాజీ ఎమ్మెల్యే లకే రాజా రావు మాట్లాడుతూ జరిగిన ఘటనపై మెజిస్టీరియల్ ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతుడి శరీరంపై గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అందుకే ఈ మృతి పై తమకు అనేక అనుమానాలున్నాయన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అప్పుడు అక్రమం.. ఇప్పుడు సక్రమం..

(మొదటి పేజీ తరువాయి)

చేసారని నేటి వరకూ ఫలితం లేకపోవడంతో మళ్ళీ జిల్లా రెవెన్యూ అధికారి కి ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్నారు. మారెడుపూడి సర్వే నంబర్ 156 ప్రభుత్వ భూమిలో 8 సెంట్లు ఆక్రమించి గోర్లి సూరి అప్పారావు ఇల్లు నిర్మించారని అన్నారు. పంచదార్ల శ్రీను మాట్లాడుతూ కోడూరు పంచాయతీలోని గొల్లపేట గ్రామం సర్వే నంబర్ 220 లో ఉందని, గ్రామ కంఠంగా నమోదు కాకపోవడం వలన హౌసింగ్ రిజిస్ట్రేషనులు కావడంలేదన్నారు. పంచాయతీ అధికారి ను అడిగితే రెవెన్యూ మీద నెట్టేస్తున్నారని, రెవెన్యూ వాళ్ళేమో పంచాయతీ వారిని అడగండని అంటున్నారని, ఎవరిని అడగాలని ప్రశ్నించారు. అలాగే సర్వే నంబర్ 20 లో 39 ఎకరాలు బినామీ పేర్లతో అధికారపార్టీ నాయకులు పంచుకున్నారని అన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి సైతం ఎకరా 35 సెంట్ల భూమి కబ్జా చేసారని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాకూటి అప్పారావు, జెర్రీ పోతుల నూకరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల యాప్స్ విషయంలో భద్రత, గోప్యత ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

ర్యాండమైజేషన్, ఇటిపిబిఎస్, ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్, ఐటి స్టాఫ్‌గురించి వివరించారు. ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించి వివిధ యాప్స్, ఐటి అప్లికేషన్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, ఓటర్ పోర్టల్, నేషనల్ గ్రీవెన్స్ రిడ్రెషనల్ సిస్టమ్, ఇవిఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్, బిఎల్ఓ యాప్స్, ఇఎన్‌సిఓఆర్ఎఫ్, సువిధ, సివిజిఎల్ తదితర యాప్స్ వినియోగాన్ని వివరించారు. ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికలు పూర్తి అయ్యాక చేయాల్సిన కార్యకలాపాలు, వినియోగించాల్సిన యాప్స్‌పై అవగాహన కల్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐటి అప్లికేషన్స్, యాప్స్ వినియోగంపై ఎన్నికల అధికారులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఈ యాప్స్‌కు సంబంధించిన పాస్ వర్డ్స్ విషయంలో గోప్యత పాటించాలని, అనధికార వ్యక్తులు వినియోగించే అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్ పాలసీ గురించి వివరించాలన్నారు. గతంతో పోలిస్తే యాప్స్ సంఖ్య పెరిగిందని చెప్పారు. వీటి వినియోగానికి రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, ఒక బృందాన్ని యాప్స్ కోసం, మరో బృందాన్నిఎన్‌కోర్ కోసం కేటాయించాలని సూచించారు. ఎన్నికల కోసం నియమించే కంప్యూటర్ ఆపరేటర్లతోపాటు, కార్యాలయాల్లో ఉన్న ఆపరేటర్లను కూడా దీనికి వినియోగించాలన్నారు. ఆన్‌లైన్లో, యాప్‌లలో అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు, ఖచ్చితమైన సమాచారాన్ని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివి నాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, మెప్మా పిడి సుధాకరరావు, ఎన్నికల సూపరిం టిండెం ట్ ప్రభాకర్, ఎన్ఐసి నుంచి బాలు, వివిధ నియోజకవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో 'వెలమ'లకు 3 ఎంపీ, 13 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్** :రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వెలమ సామాజిక వర్గానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల నుండి 13 అసెంబ్లీ మూడు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం అధ్యక్షులు చుక్క చినబాబు, వెలమ పెద్దలు అన్ని రాజకీయ పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చుక్క చినబాబు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 32 లక్షలు జనాభా కలిగిన వెలమలు కు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు.వైయస్సార్సీపి, టిడిపి, జనసేన, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ తదితర అన్ని రాజకీయ ప్రధాన పార్టీలు వెలమ కులవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 10 లక్షలు లక్షల పైన వెలమ సామాజిక వర్గం ఉన్నారన్నారు. రాబోయే ప ఎన్నికల్లో, విశాఖ పార్లమెంటుగాని,అనకాపల్లి పార్లమెంటు గాని ఒకటి వెలమలకు కేటాయించాలన్నారు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఐదు ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నం అర్బన్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలను విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం,దక్షిణ నియోజకవర్గం, గాజువాక, భీమునిపట్నం నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలలో కేటాయించాలని డిమాండ్ చేశారు, అనకాపల్లి జిల్లాలో పెందుర్తి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, నియోజవర్గాలలో వెలమ సామాజ వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. విజయనగరం జిల్లాలో విజయనగరం పార్లమెంటు స్థానం,ఎస్ కోట,గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గం లో వెలమసామాజ వర్గం కేటాయించాలిని, శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం పార్లమెంటు స్థానం, శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేట నియోజవర్గాలను వెలమ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నం వెలమ సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనానికి రాష్ట్ర ప్రభుత్వం 75 సెంట్లుభూమి వేపగుంట దగ్గరలో కేటాయించిందని,కాని అన్ని కులాలకి ఇచ్చే విధంగానె జీవో ద్వారా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెలమ సంఘం నాయకులు కోరారు. వెలమ సంక్షేమ సంఘం కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది బండారు రామకృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు గతంలో వెలమ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి శాసనసభ్యులుగా, పార్లమెంట్ మెంబర్లుగా వివిధ పదవుల్లో అవకాశం కల్పించడం జరిగిందని, ఆ తర్వాత కాలంలో వెలమ సామాజిక వర్గానికి సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు వెలమ సామాజిక వర్గానికి అత్యధిక స్థానాలు కేటాయించాలని రాజకీయ పార్టీల అధినేతలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాను విభజించాక ఏర్పడిన పార్వతీపురం జిల్లాలో సాలూరు, కురుపం, పాలకొండ రిజర్వ్ అయ్యాయని ఈ నాలుగు నియోజకవర్గాల్లో 60 శాతం వెలమ జనాభా ఉందని, అందువల్ల ఆయా నియోజకవర్గాలలో జరిగిన నష్టానికి ఎమ్మెల్సీ, రాజ్యసభ, జిల్లా పరిషత్ చైర్మన్ వంటి పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని రాజకీయ పార్టీల అధినాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెలమ సామాజ వర్గాన్ని కి ప్రాధాన్యత ఇవ్వని ఎడల రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు.ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం (సెంట్రల్ ఆర్గనైజేషన్ ) కార్యదర్శి బండారు రామకృష్ణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ మిడతాన బాపు నాయుడు, వెలమ సంక్షేమ సంఘం (సెంట్రల్ ఆర్గనైజేషన్) మాజీ అధ్యక్షులు ఎర్ర సన్యాసినాయుడు,ఉత్తర నియోజకవర్గం వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు పాశల సూర్యనారాయణ, అనకాపల్లి వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులుకుంద్రపు సోమేశ్వరరావు, సంఘం ఉపాధ్యక్షులు సిరికి పోతురాజు, మూడేడ్లతమ్ము నాయుడు సిరికి కొండలరావు, గూనూరు వెంకట రమేష్, పోలా ప్రసాద్, రంధి పరదేశి నాయుడు, చొక్కా కల రామకృష్ణ, మీడియా కన్వీనర్ తమటపు కృష్ణమూర్తినాయుడు, వెలమ ఫౌండేషన్ అధినేత మిడతాన వెంకట రమణమూర్తి, పరవాడ రమణ తదితరులు పాల్గొన్నారు

# మెడికవర్ హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరం

## 'క్లోజ్ ది కేర్ గ్యాప్' అనే థీమ్‌తో క్యాన్సర్ పై అవగాహనా సదస్సు



**విశాఖపట్నం, జనవరి 7, మేజర్‌న్యూస్** మెడికవర్ హాస్పిటల్స్ మరియు స్నిపర్స్ మహిళల సంఘం సీతమ్మధార సంయుక్తంగా ఈ ఉచిత మెగా వైద్య శిభిరంను నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు సుమారు 500 మంది ఈ ఉచిత మెగా వైద్య శిభిరం లో పాల్గొని విజయవంతం చేసారు. బీపీ , షుగర్ , ఈసీజీ, గర్భాశయ పరీక్ష పాప్స్ మీయర్, మమ్మోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ క్యాన్సర్ చికిత్స విభాగం వైద్యులు, క్యాన్సర్ క్యూర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్. రామావత్ దేవ్ మాట్లాడుతూ సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే, కొన్ని కారణాల వల్ల, ఆ కణాలు నియంత్రణ కోల్పోయి, చాలా వేగంగా, అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఆ స్థితిని క్యాన్సర్ అంటారు. ఈ కణ సమూహాలను 'కణితి'( ట్యూమర్) అని పిలుస్తారు.దేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో మొదటి స్థానం గుండె జబ్బులది కాగా, ఆ తరవాత స్థానం క్యాన్సర్‌దే. ప్రపంచ వ్యాప్తంగా, ఏటా కోటి మంది క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. మన దేశంలో, ప్రతి సంవత్సరం సుమారు పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకినట్లుగా నిర్ధారణ అవుతోంది. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, కడుపు క్యాన్సర్ వీటిలో మొదటి వరుసలో ఉంటున్నాయి. అయితే, మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి, వ్యాధి ముదిరిన తరవాతే ఇది నిర్ధారణ అవుతోంది. దీంతో బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోంది. రొటీన్ స్క్రీనింగ్, ముందుగానే గుర్తించడం, తొలి దశలోనే చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు మూడింట ఒక వంతును అడ్డుకోవచ్చు. శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసుకోవడం సాధ్యం కాదు. క్యాన్సర్ అంటువ్యాధికాదు. అలాగే వంశపారంపర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే, రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ క్యాన్సర్లు జన్యుపరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ కేన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించకపోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కొవాలి.కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహారపదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాదవశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు క్యాన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కుప్రధాన కారణం హెచ్‌పీవీ వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించవచ్చు. 9 ఏళ్లు పైబడిన బాలికల నుంచి 40 ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చు. అలాగే అండాశయం, గొంతు క్యాన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది. అందుకే కేన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధరిస్తారు. క్యాన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరపీ, రేడియోథెరపీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరఫీ లాంటివి చేసినా, లేక థెరఫీల తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో అయిపోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ కణం శరీరంలో ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటే దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, యఫ్‌యన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్-రే, సీటీ స్కాన్, యంఆర్ఐ, పీఈటీ స్కాన్ వంటివి అవసరాన్ని బట్టి చేస్తారు. అయితే సర్వైకల్ క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చు అని అన్నారుఈ ఉచిత మెగా వైద్య శిభిరం లో డాక్టర్ సాహిత్య హెమటాలజిస్ట్ స్నిపర్స్ పార్క్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ గారు సెక్రెటరీ వర్మ గరు, లేండి కాలేజ్ చైర్మన్ మధుసూదన్ గారు , నిర్వాహకురాలు శ్రీమతి కటారి శ్రీలత ,జానకి రామారావు గారు మరియు హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

# పీఎం పీవీటీజి పధకాలను సద్వినియోగం చేసుకోవాలి



పాడేరు :ఫిబ్రవరి 07 :మేజర్ న్యూస్ :బుధవారం :పీ. ఏం పీవీటీజి పథకాలను పీవీటీజి గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ అన్నారు, బుధవారం కోరపల్లి పంచాయతీ లోని వాకపల్లి గిరిజన గ్రామం లో స్థానిక నాయకులతో కలిసి వారు సందర్శించారు, పీవీటీజి ల అభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు,భగవాన్ బిర్సా ముండా గారి జయంతి నీ పురస్కరించుకొని నవంబర్ 15 న 24 వేల కోట్లరూపాయలతో ప్రత్యేక బడ్జెట్ నీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు, అలాగే వాకపల్లి గ్రామం లో సుమరు 40 ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చెయ్యడం ఆనందించ దగ్గ విషయం అన్నారు, ఒక్కో ఇంటి నిర్మాణానికి 2 లక్షల 29 వేల ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు,ఇళ్ళు మంజూరు ఐనా పీవీటీజి గిరిజనులకు ఇప్పటికే వారి ఖాతా లో 70 వేల రూపాయలు మొదటి విడత గా జమ చెయ్యడం జరిగిందనీ పేర్కొన్నారు, ఈ సందర్భంగా తమకు ఇళ్ళు మంజూరు చేసిన మోదీ గారికి వాక పల్లి గిరిజనులు ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, జి మాడుగుల మండల ఉపాధ్యక్షులు గండేరి లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు



# 9న జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమం

## నులిపురుగులతో పిల్లలకు అనారోగ్య సమస్యలు
## పిల్లలందరికీ ఆరోజు నులి పురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయించాలి
## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు
## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 07 :(మేజర్ న్యూస్):జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9వ తేదీన జిల్లాలోని 19 ఏళ్లలోపు వయస్సు గల బాల బాలికలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు చెప్పారు. జిల్లాలో 3.58 లక్షల మంది బాల బాలికలకు ఆరోజు భోజనం అనంతరం నులిపురుగల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ వేయించేందుకు అవసరమైన 3.80 లక్షల మాత్రలు సిద్ధం చేశామన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం కోసం చేసిన ఏర్పాట్లపై బుధవారం తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు 9వ తేదీన మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు తప్పనిసరిగా మింగించి అనారోగ్య సమస్యల నుంచి వారికి విముక్తి కలిగించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అక్కడే మాత్రలు ఇస్తారని, పాఠశాల బయట వుండే బాల బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మాత్రలు అందిస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు కూడా యీ మాత్రలను ఆయా యాజమాన్యాల ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవం రోజున మాత్రలు వేయించలేని వారికి ఫిబ్రవరి 16న వేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.పిల్లలకు పొట్టలో నులిపురుగుల కారణంగా పోషకాల జీర్ణ ప్రక్రియకు



ఆటంకం కలిగి శారీరక, మానసిక లోపాలకు రక్తహీనతకు దారితీస్తుందని పేర్కొన్నారు. తద్వారా పిల్లల్లో చురుకుదనం లోపించి నీరసపడిపోతారన్నారు. పర్యావసానంగా చదువు సంధ్యల్లోనూ వెనకబడిపోతారన్నారు. ఈ సమస్యతో బాధపడే పిల్లలు తరచు అనారోగ్యంగా, అలసటగా వుంటూ, ఏకాగ్రత కోల్పోతారని, పాఠశాలకు తరచూ గైర్హాజరవుతుంటారని పేర్కొన్నారు. ఇటువంటి పిల్లలకు ఆల్బెండజోల్ తో చికిత్స సురక్షితమైన, తక్కువ ఖర్చుతో కూడిన వైద్య పరిష్కారంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.నులిపురుగుల నివారణ మాత్రలను ఆరునెలలకోసారి పిల్లలకు ఇవ్వాల్సి వుంటుందన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల బాలబాలికలకు అరమాత్రను గుండచేసి ఇవ్వడం జరుగుతుందన్నారు2 నుండి 5 వయస్సుగల బాలబాలికలకు ఒక పూర్తి మాత్ర గుండచేసి ఇస్తామన్నారు6 నుంచి 19 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు 400 మిల్లీగ్రాముల పూర్తిమాత్రను ఇవ్వడం జరుగుతుందని తెలిపారుజిల్లాలోని ఎం.ఇ.ఓ.లు ప్రధానోపాధ్యాయులు ద్వారా ఆయా పాఠశాలలకు అవసరమైన మాత్రల పంపిణీని బుధవారం పూర్తిచేశామన్నారు. జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలు సహకరించాలని ఆయన కోరారు.సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా.కె.రాణి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.సూర్యనారాయణ, ఆర్.బి.ఎస్.కె. పి.ఓ. డా.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

లైంగిక దాడికి పాల్పడుతున్నట్టు తేలింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇసుకతోట కృష్ణుడి గుడి సమీపంలో నివసిస్తున్న కూలీ దంపతులకు ఆరేళ్ల కుమార్తె ఉంది. మరో కూలీ దంపతుల కుమారుడు (14) స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. మూడ్రోజులుగా ఎవరికీ అనుమానం రాకుండా బాలికను ఇంటి మేడమీదకు తీసుకు వెళ్లి ల్కైంగిక దాడికి పాల్పడుతున్నాడు. బుధవారం బాలిక తల్లి ఆ దృశ్యాన్ని చూసి నిర్ఘాంతపోయింది. బాలికను ఓదార్చి ప్రశ్నించగా జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పింది. దీంతో బాధితురాలి తల్లి ఎంవీపీ సీఐ సంజీవరావుకు ఫిర్యాదు చేసింది. బాలికను వైద్య పరీక్షలకు తరలించి, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మైనర్లకు సంబంధించిన విషయాలు కావడంతో పోలీసులు ఈ విషయాన్ని కాస్త గుట్టుగా ఉంచారు.

# ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పిడి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ కిరణ్ కుమార్ పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు, ప్రెసైడింగ్ ఆఫీసర్ డైరీ, తదితర అంశాలపై వివరించారు. మొత్తం ఓటర్లు, పార్లమెంటు, శాసన సభలకు సంబంధించి వేర్వేరుగా ఏజంట్లు ఉంటారని, అభ్యర్థుల పేర్లు క్లియర్ గా కనిపించే విధంగా చూడాలన్నారు. మాక్ పోలింగ్ ఓట్లు సరిపోయినది లేనిది చూడాలని చెప్పారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్ మెంట్, మాక్ పోలింగ్ పై అందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండి నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ పై డ్వామా పీడీ, మాస్టర్ ట్రైనర్ చిట్టిరాజు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్ చార్జ్ డిఆర్ఓ రామ్మోహనరావు, పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్, ఉప కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, ఈఆర్వోలు, ఎఈఆర్వోలు, ఎలక్షన్ డిటీలు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆదర్శం ఎం. అలమండ గ్రామం

## - సిసి రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ దాడి జగన్



దేవరాపల్లి, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చొరవతో మునుపెన్నడూ లేని విధంగా ఎం. అలమండ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దారని కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ స్థానిక సర్పంచ్ దాడి జగన్ అన్నారు. ఎం. అలమండలోని సూరెడ్డి కల్లాల వరకు రూ.7.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్, ఎంపీటీసీ పోతల వెంకటరావు తో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. సూరెడ్డి కళాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలన్నీ టీడీపీ ఆవిర్భావం నుండి ఆ పార్టీకే మద్దతుగా ఉన్నవారికి రోడ్డు సదుపాయం కల్పించలేదు. సీఎం జగన్ పాలనలో వీరికి సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని, పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధిని అందిస్తున్నామని అనడానికి ఇదే నిదర్శనమని సర్పంచ్ దాడి జగన్ అన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎం. అలమండను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కోట్లాది రూపాయలు వ్యయంతో అభివృద్ధి చేశారన్నారు. తమ గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్డును తారు రోడ్డుగా నిర్మించారన్నారు. ప్రతి వీధికి సిసి రోడ్లు, డ్రైనేజీ, ప్రతి ఇంటికి కొళాయి నీరు తదితర సదుపాయాలను కల్పించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ దాడి జగన్ తెలిపారు.

# జనసేనాని పవన్‌ను కలిసిన మూర్తి యాదవ్



అమరావతి, ఫిబ్రవరి 8: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జీవీఎంసీ విశాఖలోని ఆ పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విశాఖలోని రుషికొండ, కైలాసగిరి, ఏయూలోని ప్రకృతి విధ్వంసాలతో పాటు హయగ్రీవా, సీబీసీఎన్సీ చర్చి, దసపల్లా భూముల అన్యాక్రాంతంపై మూర్తి యాదవ్ జరిపిన పోరాటాల్ని పవన్ అభినందించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో జనసేన రాజీలేని పోరాట పటిమ చూపించాలని పవన్ అభిప్రాయపడినట్టు మూర్తి యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై జనసేన గొంతు విప్పాలని, ఉత్తరాంధ్రలో జనసేన, టీడీపీ కూటమి గెలుపును ప్రజలు కోరుకుంటున్నారని, పరిపాలనలో పవన్ మార్కు చూడాలని అన్ని వర్గాలూ కోరుకుంటున్నాయని మూర్తి యాదవ్ స్పష్టం చేశారు. తమ పార్టీ అభివృద్ధికి అన్ని విధాలా పని చేస్తానని పవన్‌కు హామీ ఇచ్చానన్నారు.

# స్పైస్ మనీ నెట్వర్క్ విస్తరణ

విశాఖపట్నం: భారతదేశంలోని అగ్రగామి గ్రామీణ ఫిన్‌టెక్, స్పైస్ మనీ (డిజీ స్పేస్ టెక్నాలజీస్ యొక్క అనుబంధ సంస్థ), భారత్ బ్యాంకుల పనితీరు విధానాన్ని విప్లవాత్మకంగా మారుస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్పైస్ మనీ గ్యారెంటీ డ్రైవ్‌తో ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మరియు 21 నగరాల్లో పంపిణీదారులను నిమగ్నం చేయడం, దాని నానోప్రెన్యూర్ కమ్యూనిటీ కోసం మరింతగా పరస్పరం అనుసంధానించబడిన పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. గత సంవత్సర కాలంలో, స్పైస్ మనీ తన అధికారి నెట్‌వర్క్ యొక్క డైనమిక్ విస్తరణ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో 2290 కోట్ల స్థూల లావాదేవీ విలువ ని చూసింది. నానో ప్రెన్యూర్‌లతో కూడిన నెట్‌వర్క్ 2022 నుండి 2023 వరకు ఆకట్టుకునే విధంగా 9 శాతం పెరిగింది, మొత్తం 1.9 కోట్ల లావాదేవీలను సులభతరం చేసింది మరియు ఆర్థిక సౌలభ్యాన్ని పెంపొందించడంలో స్పైస్ మనీ కీలక పాత్రను ప్రదర్శిస్తోంది.

## మార్చి 20 నుండి అనంత పద్మనాభస్వామి వార్షిక తిరు కళ్యాణోత్సవాలు .



పద్మనాభం, ఫిబ్రవరి7,మేజర్ న్యూస్: పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి వార్షిక తిరు కళ్యాణోత్సవాలు మార్చి 20 నుండి 26 వరకు జరగనున్నట్లు ఎంపీపి కె.రాంబాబు చెప్పారు. బుధవారం అనంతుని కళ్యాణోత్సవాలు నిర్వాహణపై కుంతీమాధవస్వామి ఆలయంలో ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణోత్సవాలు విజయవంతం కావడానికి భక్తులు సహకరిం చాలని ఆయన కోరారు. ఆలయ అర్చకులు, అధికారులు పెట్టిన ముహూర్తాలు ప్రకారం 20 నుండి 26 వరకు జరుగుతాయని అన్నారు. అయితే 21న స్వామి వారి కళ్యాణం,23 న తెప్పోత్సవం,24 న రథోత్సవం,26 న పుష్పాంజలితో ముగింపు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకులు,సర్పంచ్ చిన్నారావు, నాయకులు సత్యనారాయణ, పద్మనాభం, ఎర్రినాయుడు ఎర్రిబాబు, సన్నిబాబు,నారాయణరావు, పైడిరాజు, సన్యాసినా యుడు,నర్సింహ నాయుడు,ప్రసాదు, గోవింద పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ సేవా సమితి ట్రస్ట్ మరియు ఎం వివిఎస్ మూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో 50వ మెగా వైద్య శిబిరం



తగరపువలస, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గ పరిధి జీవీఎంసీ 1 వ వార్డు తగరపువలస అంబేద్కర్ కూడలి దగ్గర చిట్టివలస ఫుట్బాల్ గ్రౌండ్ లో ఎన్ టి ఆర్ సేవాసమితి ట్రస్ట్ మరియు ఎం వి వి ఎస్ మూర్తి ట్రస్ట్ తరపున జిమ్ సర్ గీతం వైద్య కళాశాల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిష్ణాతులైన వైద్యులచే పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడానికి నిర్ణయించి మందులు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం గీతం విద్యాసంస్థల అధినేత విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీ భరత్ సౌలభ్యంతో ఒకటో వార్డు నాయకుల అధ్యక్షతన నిర్వహించిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని 50వ వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్యులు స్థానిక నాయకులతో 50 వైద్య శిబిరాలు పూర్తి చేసుకున్నందుకు గాను కేక్ కట్ చేసి వైద్యులకు ఎన్టీఆర్ సేవా సమితి ట్రస్ట్ మరియు ఎంవిబిఎస్ మూర్తి గారి ట్రస్ట్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ పిట్టా సురేష్, ఒకటవ వార్డ్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఒకటో వార్డు సెక్రెటరీ రాష్ట్ర చేనేత సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య 1వ వార్డ్ జనసేన ఇన్చార్జ్ భువనేశ్వరి చిలక నర్సింగరావు, ఒకటో వార్డు తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ పిల్లా రాజేష్ రెండో వార్డ్ అధ్యక్షులు బడిగంటనీలకంఠం ఉపాధ్యక్షులు జగన్నాథం, గణేష్ రెడ్డి, సెక్రెటరీ పిట్ట వెంకట్రావు, నరవ రామారావు, సన్యాసిరావు,సుబ్బు వెంకటేష్ తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

### ఏకగ్రీవంగా పద్మనాభం మండల

## ఎస్.టి.యు.నూతన కార్యవర్గం



పద్మనాభం, ఫిబ్రవరి7,మేజర్ న్యూస్: పద్మనాభం గ్రామ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలలో ఎస్.టి.యు.జిల్లా కౌన్సలర్ ఆధ్వర్యంలో బుధవారం మండల ఎస్.టి.యు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల ఎస్.టి.యు.అధ్యక్షుడుగా వాడపల్లి గణేష్, గౌరవ అధ్యక్షుడుగా కె.అక్కులు, ప్రధాన కార్యదర్శిగా తాలాడ రామకృష్ణ,సహ అధ్యక్షుడుగా ఎం.ప్రశాంతి, అదనపు ప్రధాన కార్యదర్శిగా పి.రామనాయుడు,ఉపాధ్యక్షుడుగా కె.ప్రసాదు.పి .శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఐ.వెంకటరాజు, కె.ఆదిబాబు, ఎస్.నాగరాజు,కోశాధికారి ఎ.బంగారరావు, జిల్లా కౌన్సిలర్లగా ఆర్.జగదీషబాబు, వి.శంకరరావు, ఎస్. రమేష,జి.సింహాచలం, టి.రామస్వామి, ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

## అక్రమ మద్యం రవాణా చేస్తున్న గణేష్ అరెస్ట్

**ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్వైజర్ గా గణేష్.**
**మరో దుకాణంలో సేల్స్ మెన్ జస్వంత్ కు అమ్మకం.**
**మాటు వేసి పట్టుకున్న అనకాపల్లి సెబ్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్.**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ ఆదేశాలతో అనకాపల్లి పట్టణం వెంకటేశ్వర థియేటర్ జంక్షన్ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్వైజర్ గా పని చేస్తున్న కె.గణేష్ సత్య కీర్తి బుధవారం అక్రమ మద్యం బాటిళ్లు రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. వేరొక మద్యం దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్న జస్వంత్ (పరారీలో ఉన్న వ్యక్తి) కు అమ్మే క్రమంలో అనకాపల్లి సెబ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్ తమ సిబ్బందితో అదుపులోనికి తీసుకొని 115 మద్యం బాటిళ్లు (క్వార్టర్ బాటిళ్లు) ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. సుమారు దీని విలువ రూ.17,500/- ఉంటుంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సెబ్ పోలీసులు. ఈ దాడులలో సెబ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### క్రీడాకారులుకు వసతులను

## పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అశోక్



ఆనందపురం,ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర స్థాయి క్రీడలు ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి బుధవారం ఆనందపురం మండలంలో దబ్బంద పరిధిలో ఉన్న టిడ్కో కాలనీ వద్ద 9 వ తేదీ నుండి జరగబోయే ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులుకు వసతులను జిల్లా జాయింట్ కలెక్టర్అశోక్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి సందర్శించి సుమారు1500 మంది క్రీడాకారులకు వసతి,ఏర్పాట్లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ హేమంత్ కుమార్, ఆర్ ఐ మణికంత, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షలతో మూలపేటలో పలు అభివృద్ధి పనులు

**- ఎంపిపి గొర్లి సూరిబాబు.**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో గల సత్యనారాయణపురం 2 సచివాలయం మూలపేట గ్రామంలో ఉన్న సచివాలయానికి కాలువపై వంతెన, రోడ్డు, కాలువ రక్షణ గోడ, సీసీ కాలువల నిర్మాణానికి మండల ప్రజా పరిషత్ నిధుల నుండి సుమారు 20 లక్షల రూపాయలను మంజూరు చేసామని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. బుధవారం ఈ పనులకు సంభందించి భూమి పూజ కార్యక్రమాలను ఎంపిపి సూరిబాబు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పలకా భాగ్యలక్ష్మి సత్తిబాబు, ఎంపీటీసీ కరిమజ్జి అలివేణి మల్లేశ్వరరావు, వైఎస్ఆర్సిపి గ్రామ పార్టీ అధ్యక్షులు చవ్వకుల ఈశ్వరరావు, పల్లా ముత్యాలరావు, కరిమజ్జి మహాలక్ష్మి నాయుడు, వార్డు సభ్యులు పిన్నిట్టు రాజు, పలకా నాగ విష్ణు, పెంటకోట సంతోష్ కుమార్, పప్పల జగన్నాథరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీటీజి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**బీజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ.**

జి.మాడుగుల.మేజర్ న్యూస్, ఫిబ్రవరి 07 బుధవారం :పీ. ఏం పీవీటీజి పథకాలను పీవీటీజి గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ అన్నారు, బుధవారం కోరపల్లి పంచాయతీ, నుర్మ తి పంచాయతీ వాకపల్లి గిరిజన గ్రామం లో స్థానిక నాయకులతో కలిసి వారు సందర్శించారు, పీవీటీజి ల అభివృద్ధికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు,భగవాన్ బిర్సా ముండా గారి జయంతి నీ పురస్కరించుకొని నవంబర్ 15 న 24 వేల కోట్లరూపాయలతో ప్రత్యేక బడ్జెట్ నీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు, అలాగే వాకపల్లి గ్రామం లో సుమారు 40 ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చెయ్యడం ఆనందించ దగ్గ విషయం అన్నారు, ఒక్కో ఇంటి నిర్మాణానికి 2 లక్షల 29 వేల ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు,ఇళ్ళు మంజూరు ఐనా పీవీటీజి గిరిజనులకు ఇప్పటికే వారి ఖాతా లో 70 వేల రూపాయలు మొదటి విడత గా జమ చెయ్యడం జరిగిందనీ పేర్కొన్నారు,

ఈ సందర్బంగా తమకు ఇళ్ళు మంజూరు చేసిన మోదీ గారికి వాక పల్లి గిరిజనులు ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, జి మాడుగుల మండల ఉపాధ్యక్షులు గండేరి లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# యోగ, ఆయుర్వేదం పై నాలుగు రోజులు ప్రత్యేక శిక్షణ తరగతులు.

**- భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దోరమనాయుడు.**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: భారత స్వాభిమాన ట్రస్ట్ నిర్వహణలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న పతాంజలి యోగ సమితిలో యోగ, ఆయుర్వేదం పై నాలుగు రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నామని భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు భీశెట్టి దోరమనాయుడు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 8 గురువారం నుండి ఆదివారం వరకు విశాఖ జిల్లా మహిళ పతాంజలి యోగ అధ్యక్షురాలు యోగా నిపుణులు ప్రభ సాహో ప్రత్యేక తరగతులకు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని అన్నారు. అందరికీ జీవితాంతం ఆరోగ్యంతో మెలగాలంటే అందరం ప్రతిరోజు యోగా అభ్యసించి యోగాతోనే ఆరోగ్యమని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చాటి చెప్పాలని అన్నారు. ఆరోగ్యం పెంపొందించుకునే యోగాతో శారీరక ఒత్తిడి లేని విద్య, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. నిర్వాహకులు కాండ్రేగుల చిన్న , కొణతాల పెద్ద, అధ్యక్షులు కొలపర్తి కన్నబాబు, కార్యదర్శి భీమరిశెట్టి శ్రీనివాసరావు, బిఎస్ ఎంకె జోగి నాయుడు, ఆడారి చిన్న వీరు నాయుడు, కొణతాల శివాజీ, ఏ .రామకృష్ణ, అధిక సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని విజయవంతం చేశార్ను

# అవరాజాం పంచాయితిలో స్మశాన వాటిక కబ్జా

**రియల్ ఎస్టేట్ వ్యాపారలు దర్జాగా రోడ్డు**
**లక్షలు చేతులు మారాయని అవేదన వ్యక్తం చేస్తున్నా గ్రామస్థులు**
**అంటి అంటనట్టుగా రెవెన్యూ అధికారులు**



అచ్యుతాపురం ఫిబ్రవరి 7మేజర్న్యూస్: మండలంలో అవరాజాం పంచాయితీ సర్వే నెంబర్ 91 పై స్మశాన వాటిక పై రియల్ ఎస్టేట్ వ్యాపారలు కోన్ను దర్జాగా లేవుట్ వేయడానికి రోడ్డు చదును చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు ఎన్నో సం వత్సరాలుగా శ్మశానం పక్కనే ఉన్న ప్రభుత్వ స్కూల్లో చదువుకున్న చిన్న వయసు పిల్లలు ఉన్న స్పందించిన గ్రామ నాయకులు ఈ రోజు కేవలం లేవుట్ యాజమాన్యం దగ్గర లక్షలు విలువ చేసే ప్రభుత్వం భూమిని లేవుట్కు దారిగా మార్చారని గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు వరకు రాని ఆలోచన రియల్ ఎస్టేట్ వ్యాపారం లేవుట్కు స్మశానం కనబడకుండా ఇప్పుడు గ్రామ నాయకులకు ఇలాంటి ఆలోచన రావడం వెనుక ఏదో పెద్ద ఎత్తున లక్షలు చేతులు మారాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు దానితోపాటు ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు చూడకపోవడం ఎంటీని పలువురు.గ్రామ ప్రజలు సోమవారం.స్పందనలో కంప్లీట్ చేస్తామని తెలిపారు

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం

**- డీపీటీ ఓ పద్మావతి**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడుతున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు అవసరమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తుందని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిణి కె. పద్మావతి అన్నారు. బుధవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ అనకాపల్లి డివిజన్ పరిధిలో అనకాపల్లి, నర్సీపట్నం డిపోలు ఉన్నాయన్నారు. రెండు డిపోల పరిధిలో పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సులు కలిపి సుమారు రెండు వందల వరకు బస్సులు రాన్నింగ్లో ఉన్నాయన్నారు. వాటిలో సుమారు 80 అద్దె బస్సులు నడుస్తున్నాయని, వాటికి కిలోమీటర్లు లెక్కన అద్దెను చెల్లిస్తున్నాం అన్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి నేటి వరకు సుమారు 30 బస్సులను15 ఏళ్లు సర్వీసు దాటిన వాటిగా గుర్తించి, నిలిపివేసామని వాటి స్థానంలో 15 బస్సులను తిసుకువచ్చామని అన్నారు. డివిజన్ పరిధిలో సుమారు 500 మంది డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పనిచేస్తున్నారని, నేరుగా ట్రెజరీ నుంచే వారికి జీతాలు చెల్లింపులు జరుగుతున్నాయని అన్నారు. గతేడాది, ఈ ఏడదిలోను జోన్ పరిధిలో అనకాపల్లి డిపో నంబర్ వన్ పొజిషన్ లోనే ఉందని, జిల్లాలో ఈ ఏడాది మనమే నంబర్ వన్ అన్నారు. ప్రయాణికుల నిష్పత్తి (ఆక్యుపెన్సి రేసియో) కూడా 5 శాతం పెరిగిందన్నారు. ఒక రోజుకు మా పరిధిలో అన్ని రూట్లు కలిపి 65 వేల కిలోమీటర్లు బస్సులు తిరుగుతాయని, ఒక కిలోమీటర్ కు సుమారు 60 రూపాయల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. ఇక రెండు డిపోల పరిధిలో సుమారు 200 వరకు షాపులు( కమర్షియల్ బేసిస్) ఉన్నాయని వాటి ద్వారా నెలకు 20 లక్షల వరకు ఆదాయం వస్తుందని అన్నారు. అలాగే అనకాపల్లి డిపో పరిధిలోని 5012 చదరపు అడుగుల స్థలాన్ని 2014 లోనే ఆక్షన్ వేయడం జరిగిందని నెలకు రెండు లక్షల చొప్పున అద్దె అప్పటి నుంచి అద్దె హక్కుదారులు చెల్లిస్తున్నారని అన్నారు. షాపు అద్దెలన్ని సకాలంలోనే చెల్లిస్తున్నారని వరుసగా మూడు నెలల బకాయలైతే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తామని అన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు లేదా బస్సు పాస్ హోల్డర్లకు బస్సులో ఏమైనా ఇబ్బందులుంటే ఆ బస్సులోనే డీఎం ఫోన్ నంబర్ వ్రాసి ఉంటుందని వెంటనే ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. అలాగే టికెట్ స్కాడ్లు హెడ్ క్వార్టర్ పరిధిలోని ఉంటారని అంటే వారు ఇచ్చిన ఆదేశాలను, చెప్పిన రూట్లను చెకింగ్ చేస్తుంటారు అన్నారు. అలాగే పల్లె వెలుగు బస్సులు స్పీడ్ లాక్ లను కలిగి ఉంటాయని 60 కేఎం పీహెచ్ లకు మించి వెళ్లవని,లాంగ్ టూర్ వాహనాలు అయితే 60 నుంచి 70 మధ్యలో స్పీడ్ లాక్ చేయబడతాయని అన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణాలు ప్రజలకు ఎంతో సురక్షితమని, మరెంతో సుఖవంతమనివని అన్నారు

# అనకాపల్లి జిల్లా రగ్బీ జట్టుకు అభినందనలు



అచ్యుతాపురం ఫిబ్రవరి 7 మేజర్న్యూస్:విశాఖపట్నం భీమిలి సన్ స్కూల్ లో 3,4 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్ లో ప్రకాశం జిల్లాతో వారాహోరిన తలపడి 1 ట్రై తేడాతో అనకాపల్లి జిల్లాకు 5 ర్యాంక్ కి నిలిచిందిస్థానిక అచ్యుతపురం పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో పిల్లలందరికీ రాష్ట్ర స్థాయి ద్రోపత్రాలు సర్పంచ్ కుంద్రపు విమల నాయుడు, మెడిరైస్ హాస్పిటల్ జగదీష్ , కైట్స్ స్కూల్ కరెస్పాండెంట్ గణేష్ మాట్లాడుతూ స్పోర్ట్స్ లో మంచి అవకాశాలు ఉన్నాయి ఈ రగ్బీ గేమ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఉంది మన ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి వారు వంతు కృషి చేస్తానని పిల్లలందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా విచ్చేసిన మెడిర్యాస్ హాస్పిటల్ డాక్టర్ జగదీష్ జిల్లా జట్టుకు డ్రెస్ కోడ్ సోపన్స్ ర్ అందజేసినందుకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు గుజరాత్ గాంధీనగర్లో 13,14 తేదీల్లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రగ్బీ %ఖ%-14 జట్టుకు కోచ్ ఎంపికైనందుకు కోచ్ కూంద్రపు నాగ వెంకట రావు (వెంకట్) ని సన్మానం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో తైకొండు కోచ్ విజయ్ పిఈటి లు కైట్స్ శివ, అచ్యుత శివాజీ, సభ్యులు అప్పలరాజు,కె రమేష్, ఎల్ దేవత రాజు, స్టేట్ సెక్రటరీ బి.రామంజనేయులు,డిస్టక్ సెక్రెటరీ సిహెచ్ కిషోర్ కుమార్, లలితకుమారి పాల్గొన్నారు

# తాగునీటి బోరు మరమ్మత్తు చేయరూ..



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండల కేంద్రంలోని ఎగువ వీధి సారోను చర్చి ఎదురుగా నిర్మించిన తాగునీటి బోరు మరమ్మతు గురవడంతో ఆ వీధి గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు నాలుగు ,ఐదు నెలల నుంచి మరమ్మతుకు గురైన మరమ్మత్తు చేపట్టడంలేదు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం అవుతుండడంతో తాగునీటికి మరింత ఇబ్బంది పడాల్సి వస్తుందని, తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మత్తుకుదైన తాగునీటి బోరును మరమ్మత్తు చేసి వినియోగంలో తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### నిరుపేదలు 300 మందికి

## టిక్కో గృహాల పత్రాల పంపిణీ

**- అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్.**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: జీవీఎంసీ 84 వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కోట్ని వీధి కల్యాణ మండపంలో 10, 11, 12 సచివాలయ పరిధిలో గల నిరుపేదలకు సుమారు 300 మందికి టిక్కో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలను, తాళం కప్పలను అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు మాత్రమే ఇచ్చే వారిని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇల్లు నిర్మించి రిజిస్ట్రేషన్ పత్రాలతో పేదలకు అందజేయడం జరుగుతుందని ఆయన ఆనంద వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద ప్రజల కొరకు ఇన్ని సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టలేదని తెలియజేశారు. భరత్ కుమార్ కోట్ని వీధి తరపున ఘనంగా గజమాలతో సత్కరించారు. కోరుకొండ రాఘవ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జాజుల రమేష్, ఏడువాకుల నారాయణరావు, డాక్టర్ యశ్వంత్, మలసాల కుమార్ రాజా, మాధురి నాయుడు, ఉగ్గిన అప్పారావు, మరిడిమాంబ అమ్మవారి దేవస్థానం చైర్మన్ కోట్ని శ్రీనివాసరావు, కోరుకొండ రమేష్, అప్పికొండ రవిశంకర్, కేతిరెడ్డి ప్రసాద్, బంగారు రాజు, ముమ్మిని పైడీ రాజు, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు

### మెగా డీఎస్సీ 25వేలు పోస్టులు

## ఇవ్వకుంటే మెగా ఓటమి తప్పదు

**అప్రెంటిస్ విధానం రద్దు చెయాలి**
**25 వేలతో డీఎస్సీ ఇవ్వాల్సిందే**
**- ఏఐవైఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యాపు రాజు డిమాండ్ చేశారు.**



అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్న్యూస్: ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని, అంతే కాకుండా అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అఖిలభారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) అనకాపల్లి జిల్లా కార్యదర్శి,, వియ్యపు రాజు అన్నారు. బుధవారం సీ పీ ఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చు అంతా వృధా కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని, వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని, ఐదేళ్ళగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 6100 ఇవ్వటం మెగా మోసం అన్నారు. అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకువస్తున్నారని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్ లలో ఉంటూ డీఎస్సీ కోసం నిరుద్యోగులు సిద్ధమవుతున్నారని, ఐదేళ్ల కాలంతోపాటు, డబ్బు, యువ శక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు. మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూల్చుతారని ఆయన అన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో బర్నికాన సాయి, వి నరేంద్ర, ఆర్ శ్రీనివాసరావు, ఎన్ నవీన్, ఎస్ నాయుడు, ఏ నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్యకారులకు తీవ్ర నష్టం

**జాతీయ మత్స్యకార సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడుగా ప్రసాద్**



నక్కపల్లి(మేజర్ న్యూస్) బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటు తో మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందనీ జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అన్నారు.బుధవారం రాజయ్యపేట లో మండల అధ్యక్షులు వాసుపల్లి శివ అధ్యక్షతన ఏర్పాటు జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ పార్టీలు ప్రక్కన పెట్టి మత్స్యకారులంతా ఒక్కటై సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు.భవిష్యత్తు లో పాయకరావుపేట నియోజక వర్గంలో తీర ప్రాంతం వెంబడి పలు కాలుష్య పరిశ్రమలు రావటం జరుగుతుందనీ,వీటిని ఆడ్డుకోవాలని అన్నారు.ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమకు ఏర్పాటు కు ప్రభుత్వం చొరవ చూపిందనీ,మత్స్యకారులు ఇప్పటికే ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటూరని అన్నారు. ఏ ప్రభుత్వం మత్స్యకారుల మొరను పట్టించుకునే స్థితిలో లేవని,పార్టీలకు మత్స్యకారులు కేవలం ఓటర్స్ గుర్తు ఉంటున్నారు తప్ప మా మత్స్యకారులౌ సంక్షేమ కోసం రాజకియ పార్టీలు చెప్పే మాటలు పొంతన లేవన్నారు.మత్స్యకారులను పై దృష్టిలో వుంచి బల్క్ డ్రగ్స్ లాంటి కంపెనీలకు అనుమతులు ఇవ్వకూడదనీ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘం రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎం.ప్రసాద్ ను నియమిస్తూ నియామక పత్రాని అందజేశారు.మత్స్యకారుల సమస్యలపై పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్,నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కోదండరావు,ఎరిపిల్లి అప్పలరాజు,మండల వర్కింగ్ అధ్యక్షులు సిరిపిల్లి ఆప్పలరాజు,పిక్కి గంగరాజు,కోడ ఆదిరాజు,దోని గోపి,అమ్మోరియ్య తదితరులు పొల్గొన్నారు

## 9న మండల సర్వసభ్య సమావేశం



దేవరాపల్లి, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : ఈ నెల 9న దేవరాపల్లి మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. జడ్పీటీసీ తో పాటు మండలంలోని ఎంపీటీసీ లు, సర్పంచ్ లు హాజరుకావాలని అన్నారు. అలాగే వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.

# మంత్రి అప్పలరాజు అబద్దాలకి రాజు



పలాస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: మంత్రి అప్పలరాజు లేని అసత్యాలను పదేపది చెప్పి నిజం చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారని పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ పేర్కొన్నారు. ఓటమి భయంతో వెంకన్న చౌదరి పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. వెంకన్న చౌదరి వల్ల నష్టపోయిన వారు ఎవరైనా ఉంటే బెసరుతుగా ముందుకు రావాలని సవాల్ విసిరారు. మావైపు నుండి తప్పు ఉంటే క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసారు. గతంలో ఎప్పుడూ రాజకీయాల్లో ఇటువంటి వైఖరి చూడలేదని, ఎన్నడూ లేని విధంగా వ్యాపారస్థులు, వైశ్య ప్రముఖులు అప్పలరాజు పాలనలో భయభ్రాంతులకు గురవుతున్నారు అని ఆరోపించారు. ఎప్పుడో పవన్ కళ్యాన్ ఇక్కడ కొంతమంది పనికిరాని రాజకీయ నాయకుల తప్పుడు సమాచారంతో అలా మాట్లాడాల్సి వచ్చిందని, రేపు మాతో పొత్తులో భాగంగా పలాస వస్తే అప్పలరాజు అవినీతి బాగోతం బయటపెడతారు అది వినడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. ఈ ఐదేళ్లలో అప్పలరాజు అవినీతి వెయ్యకొట్లు, దీనికి మామ, భార్య, తమ్ముడు, సిబ్బంది,ఆ నలుగురు, స్వతహాగా అప్పలరాజు ఆరు కౌంటర్లు ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారు అని ఆరోపించారు. హర్క్ మందుల కంపెనీ ద్వారా అక్రమాలకు మంత్రి పాల్పడ్డారు. అధికార దుర్వినియోగంతో సర్వేలు చేయించి మరి ప్రభుత్వ భూములు దోచుకున్నారని, ఆరోపించారు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణంలో కూడా మంత్రి ఐదు కోట్ల అవినీతికి మంత్రి పాల్పడి ప్రగతి భవన్ నిర్మించుకున్నారు అని ఆరోపించారు. ప్రతిరోజూ ఆస్తులు చూసి రక్షించుకునే పరస్థితి అప్పలరాజు తీసుకు వచ్చారని తెలియజేశారు. మరిన్ని ఆధారాలతో అప్పలరాజు అవినీతి బాగోతం బయటపెడతామని తెలియజేశారు. గౌతు కుటుంబం కాని, వారి అనుచరులు కాని కబ్జాలకు పాల్పడితే చూపించమని అడిగాం, ప్రజా దర్బార్ గొప్పలకు పెట్టి ఏమి సాదించావ్ ఏమి సోధించావ్ అని ప్రశ్నించారు. గౌతు కుటుంబం పై నీవు ఎంత ఆరోపించిన వారి నిజాయతీ ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. 11 సార్లు ఆదరించిన ఇక్కడి ప్రజలకు ఎన్నో మౌలిక సదుపాయాలు, సాగునీరు ప్రాజెక్ట్, రోడ్లు ఇలా ఎన్నో చేసారు, గౌతు లచ్చన్న సేవలు గుర్తు చేస్తూ గ్లో సంస్థ స్థాపించి ఎంతో మందికి సేవ చేస్తున్న వెంకన్న చౌదరి పై ఆరోపణలు తగవు, ఇక్కడ ప్రజానీకానికి వైద్య పరంగా విశాఖలో ఎంతో సేవ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి రాజకీయాలు హుందాగా చేయాలి తప్ప, రాజకీయాల్లో ఓటమి భయంతో బురదజల్లే కార్యక్రమం చేయకూడదని హితవు పలికారు.

## టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్



పలాస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పెసరపాడు వాస్తవ్యులు మాజీ కౌన్సిలర్ సంపతరావు ధనుంజయ కొంతమంది వైసిపిపార్టీ నాయకులు ఆ పార్టీని విడిచి తెలుగుదేశంపార్టీ పలాస ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీమతి గౌతు శిరీషమ్మ సమక్షంలో తెలుగుదేశంపార్టీ లోకి చేరారు.

## రేపు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ జిల్లా పర్యటన



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఈ నెల 8న (రేపు) జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసిఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాంలు పర్యటించనున్నారు, దీనికి సంభందించి న ఉత్తర్వులను శ్రీకాకుళం జిల్లాకలెక్టర్ కు మంగళగిరి నుండి వచ్చాయి. మంగళగిరి నుండి రోడ్ మార్గాన గురువారం శ్రీకాకుళం చేరుకోని ఉదయం 10.30 నిలకు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవనున్నారు, బాలల హక్కులు, వారి సంక్షేమానికి సంభందించిన వివిధ అంశాలపై చర్చించనున్నారు.అనంతరం 11.00 గం.లకు అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకోని, ఈ నెల 16 న జరగనున్న రథ సప్తమి వేడుకల్లో బాలలకు కల్పించనున్న వివిధ సదుపాయాలపై దేవాదాయ, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్న భోజన విరామానంతరం 2.30 ని.లకు పట్టణంలో కెజిబివి సందర్శించన, 3.00 గంటలకు రిమ్స్ ఆసుపత్రి సందర్శన అనంతరం, పిల్లల వైద్య నిపుణులతో సమీక్ష సమావేశం, అనంతరం రోడ్ మార్గాన చేరుకొనున్నారు.

## దగా డిఎస్సి మాకొద్దు.. మెగా డీఎస్సీ కావాలి

**- తక్షణమే 25 వేలతో మెగా డీఎస్సీ ఇవ్వాలి**

**- అప్రెంటిస్ విధానం రద్దు చేయాలి**



నరసన్నపేట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈరోజు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస రావు, జనసేన యువ నాయకులు పల్లి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్లుగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని అంతేకాకుండా అప్రెంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని వారు అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని, వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి నేడు 6100 పోస్టులు ఇవ్వడం నిరుద్యోగుల పక్షాన మోసానికి నిదర్శనమని, ఐదేళ్లుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్ రూముల్లో ఉంటూ డీఎస్సీ కోసం నిరుద్యోగులు సిద్ధమవుతున్నారని, ఐదేళ్ల కాలంతో పాటు డబ్బు, యువశక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయ్యింది అన్నారు. ఏదేమైనా మెగాడిఎస్సి ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కలుపుకొని ఆందోళనలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరుగుల రాము, అరవింద్, కర్ణ వీరుడు, తులసీరావ్, జనసేన యువనాయకులు వెలమల రాము, సాయి దిలీప్ తో పాటు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఖైదీలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఖైదీలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనల పై నేడు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు పాతపట్నంలోని ఉపకారాగారం సందర్శించారు ఈ సందర్భంగా జడ్జిగారు ఖైదీల అందరితోనూ వ్యక్తిగతంగా ముచ్చటించి వారి వయ సు వివరములు అడిగి తెలుసుకున్నారు ఎవరైనా మైనర్లు ఉంటే వారిని పెద్దలు నిర్బంధించే కారాగారంలో నిర్బంధించ రాదని మైనర్లకే నిర్దేశించే ప్రత్యేకమైన హోములలో ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్జిగారు మాట్లాడుతూ ముద్దాయిలకు ఎవరికైనా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేనప్పుడు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయవాది నియమిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాతపట్నం కారాగారం పర్యవేక్షణ అధికారి జి రాము న్యాయవాది పాల్గొన రావు పారా లీగల్ వాలంటీర్లు జైలు సిబ్బంది ముద్దాయిలు పాల్గొన్నారు.

## ఈ రహదారికి మోక్షం ఎప్పుడు



లావేరు, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలో బుడత వలస గ్రామం నుంచి సుమారుగా మూడు కిలోమీటర్లు గ్రామం వరకు మట్టి రోడ్డు రాకపోకలు జరుగుతున్నాయి ఈ రోడ్డు వర్షం పడితే గుంతల గుంతలు ఏర్పడి ప్రయాణకులకు ఇబ్బంది కలుగుతుంది అదేవిధంగా ఏది ఏమైనప్పటికీ వైయస్సార్ ప్రభు త్వం రహదారుల పైన ఇటువంటి దృష్టి పెట్టక పోవడంతో ఆయా గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు ఈ రహదారి ఏర్పడితే సుమారుగా 10 గ్రామాల నుంచి 12 గ్రామాల వరకు మార్కెటింగ్ సదుపాయం పండిన పంటకు గిట్టుబాటు ధర ఇవన్నీ చేకూరుతాయని అక్కడ గ్రామస్తులు వాపోతున్నారు.

# రమాబాయి అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం

**- ఏఐమ్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను**

**- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించిన ఏఐమ్ నేతలు**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి భీమ్ రావ్ అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకమని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తన లక్ష్య సాధన కోసం ముందుకు సాగగా ఆమె ఆయన వెన్నంట ఉంటూ ప్రోత్సహించారన్నారు. రమాబాయి అంబేదర్ జయంతి సందర్భంగా శ్రీకాకుళంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పార్క్ వద్ద గల ఆమె విగ్రహానికి ఏఐమ్ నేతలు బుదవారం పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు రమాబాయి విగ్రహం వద్ద అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఐమ్ నేతలు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శ్రీను మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా వాటి ప్రభావం అంబేద్కర్ పై పడకుండా రమాబాయి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారన్నారు. భర్తకు ఆమె చేదోడు వాదోడు గా ఉంటూ అంబేద్కర్ విజయంలో రమాబాయి పోషించిన పాత్ర మరువ లేనిదన్నారు. ఈ నేప థ్యంలోనే ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీ సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, సింకు రమణ, పురుషోత్తం రాంబాబు, నేతల అప్పారావు, అరుబరికి రాజు, పి మహేష్,సుత్తి సంతు, పెయ్యల చంటి పాల్గొన్నారు.

# రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వమే..

**బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గారెంటీలో మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి**



నరసన్నపేట/సారవకోట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని కొంతమంది వైకపా నాయకులు తప్ప వైకాపా కార్యకర్తలు మరియు నాయకులు కూడా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని సారవకోట మండల టిడిపి అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ అన్నారు. నరసన్నపేట టిడిపి ఇంచార్జి మాజీ శాసనసభ్యులు శ్రీ బగ్గు రమణమూర్తి గారి అదేశాల మేరకు క్లస్టర్ 7 జమాచక్రం యూనిట్ పరిధిలో కిడిమి పంచాయతీ కిడిమి, సవరపేట గ్రామాల్లో "బాబూ ష్యూరిటీ -భవిష్యత్తుకు గారెంటీ" చేపట్టారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ద్వారా లబ్ధి పొందే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికెళ్లి వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన పొత్తుతో వైసీపీ చిత్తుచిత్తుగా ఓటమి తప్పదని అందుకే ఆపార్టీ కొంతమంది మంత్రులు ఇతర నాయకులు మేకపోతు గాంబీర్యానికి పోతున్నారే తప్ప ఇప్పటికే టిడిపి - జనసేన పార్టీలకు ఎంపీలు, శాసనసభ్యులు వలసలు పేరుగిపోతు న్నా యని టీడీపీ మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ రొక్కం చిరంజీవిరావు, రొక్కం భీమారావు, రఘు, జోగారావు, వంగర ప్రసాద్, బోరిసింగి సింహాచలం పాల్గున్నారు.

# జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ సేవలు బేస్

**- 'కాంతి స్తంభం' పుస్తక ఆవిష్కరణ సభలో**

**- టిడిపి నాయకులు అప్పల సూర్యనారాయణ**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాలలో పత్తి సుమతి వ్రాసిన కాంతిస్తంభం పుస్తక ఆవిష్కరణ మహోత్సవం, శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల అల్యూమిని అసోసియేషన్, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ కుమార్, వ్యవస్థాపకులు జామి.భీమశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ అలనాటి క్రాంతిదర్శి ప్రిన్సిపాల్ మేజర్ నదీముల్లా పై రచించిన 'కాంతి స్తంభం' పుస్తక ఆవిష్కరణ సభను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను చూస్తున్నామని, ముఖ్యంగా యువతకు దిశానిర్దేశం చేసేవిధం గా స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలను చెయ్యటం ఒక్క జేసీఐ శ్రీకాకుళం మెయిన్ కు మాత్రమే సాధ్యమన్నారు. జెసిఐ వ్యవస్థాపకులు జామి భీమశంకర్ మాట్లాడుతూ పత్తి సుమతి రచించిన చీమ చీమ ఎందుకు పుట్టావు? పుస్తకానికి తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని అందుకున్నారని గుర్తుచేశారు. ప్రిన్సిపల్ సురేఖ మాట్లాడుతూ సుమతి గారు రచించిన రచనలు యావత్ ప్రపంచానికి ఆలోచింపజేసే విధంగా ఉంటాయన్నారు. జెసిఐ అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ జేసిఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో నిరంతర సేవలు కొనసాగుతాయని, అందుకు మీ అందరి సహకారం కావాలని ముఖ్యంగా యువతను ఆలోచింపజేసే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ దూసి సంతోష్, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ ట్రెజరర్ బి. మధు, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు, టీ మణికంత రావు, ప్రభాస్ సూర్య, ఉర్లం. శివతేజ, డైరెక్టర్ పద్మభూషణ్ సాయి, కిరణ్, సంరైజర్స్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, గ్రీన్ సిటీ అధ్యక్షురాలు బి.వరలక్ష్మి, సూరంగి. మోహనరావు, దుంపల. సన్యాసిరావు, జీకే మూర్తి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ సభ్యులు కే శివప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పాత్రికేయుల ద్వారా తెలుస్తాయి

**ప్లస్ కబ్ ప్రారంభోత్సవం హాజరైన పలువురు నేతలు**



ఆమదాలవలస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన ఏమి జరిగినా క్షణాల్లో ముందు ఉంచేవాడే పాత్రికేయలని . పట్నాల్లో గాని పల్లెల్లో గాని ఎన్నో సమస్యలు పత్రికల ద్వారా అధికారులకు తెలుస్తాయని ఆ ఘనత అనేది కలం యోధులకే చెందినని ఆమదాలవలస మాజీ శాసనసభ్యులు బొడ్డేపల్లి.సత్యవతి అన్నారు. ఆమదాలవలస ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆమె హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులందరూ ఉన్నది ఉన్నట్టు రాసి నిజాన్ని నిర్భయంగా చూపించే అలిగి మెలిగి ప్రజలకు చేరువుగా ఉండాలని జర్నలిస్ట్ వృత్తికి. వన్ని తెచ్చిన వారిని తెలిపారు. ఏది ఏదైనాప్పటికీ ఈ ఆమదాలవలసలో మిత్రులందరికీ ఒకే కుటుంబ చెందిన వ్యక్తుల కలిసిమెలిసి ఉండాలని. ఆమె తెలిపి అన్నారు. అనంతరం ఆమదలవలస సీఐ( ఇన్స్పెక్టర్) దివాకర్ యాదవ్ మాట్లాడుతూ ఆమదాలవలసలో ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని. ఏ సమస్య వచ్చినా పలాన జర్నలిస్టుల దగ్గరకు వెళితే ఆ సమస్య పరిష్కారం అవుతాదనే విధంగా మీరు పని చేయాలని . ఆటువంటి అప్పుడే ఆ ప్రజల యొక్క సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే వారి బాధ్యతాయుతంగా పనిచేసే సమస్యను పరిష్కరించే విధంగా ఉంటాదని అన్నారు . వైసీపీ సీనియర్ నాయకులు కోట గోవింద్ రావు మాట్లాడుతూ జర్నలిస్ట్ అనేవాడు ఒక సంకల్పయోధుడని వారికి ఉన్న లేకపోయినా. వృత్తిపై నిరంతరం నమ్ముకున్న వృత్తి నిరంతరం శ్రమిస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వ అధికారులకు ఒక రథసార అని అటువంటి పాత్రికేయులకు. ప్రస్తుత పరిస్థితు కుండా వారికి రక్షణ లేకుండా పోతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా వారి తగ్గ గుర్తింపులు నివ్వాలని తగ్గ గుర్తింపులు నివ్వాలని అని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యుల సత్తార్ భాస్కరరావు, కొంక్యన వేణుగోపాలరావు, పలువురు వక్తలు సన పల అన్నాజీ రావు, కోట గోవిందరావు, జె జె మోహన్ రావు, సువారి మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య 17వ శ్రీకాకుళం

## రథసప్తమి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ పి



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానంలో జరగబోయే రథసప్తమి ఉత్సవం ఏర్పాట్లును శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి ఆర్ రాధిక పరిశీలించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఇప్పిలి శంకర శర్మ, శ్రీకాకుళం జిల్లా ఎ ఎస్పీ శ్రీమతి ప్రేమ్ కాజల్, డి.ఎస్ పి శ్రీమతి వై.శృతి, ట్రాఫిక్ సిఐ శ్రీ అవతారం, 1 టౌన్ సిఐ శ్రీ ఎల్ ఎస్ నాయుడు, ఎస్ఐ శ్రీ బలివడా గణేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి ఎస్ చక్రవర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గున్నారని ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

## మహిళా కళాశాలలో బ్యాంకింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా కళాశాల( స్వయం ప్రతిపత్తి) శ్రీకాకుళం నందు 07-02 24వ తేదీన కామర్స్ విభాగం వారు "బ్యాంకింగ్ అవేర్నెస్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కే. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ బ్యాంకింగ్ సంబంధించిన అనేక అంశాల మీద అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీమతి సుదీపా సాహు, క్యాషియర్ శ్రీనివాస రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ బ్యాంకులలో లోన్లు తీసుకుంటే మంచిదని వాటిలో వడ్డీ శాతం తక్కువగా ఉంటుందని తెలియజేస్తూ లోన్స్ లోని రకాలను వాటి లాభాలను వారు ఈ సందర్భంగా వివరించారు. కామర్స్ శాఖ అధిపతి ఎల్.కృష్ణారావు ఈ సందర్భంగామాట్లాడుతూ వివిధ బ్యాంకులలో సేవింగ్స్ చేసే విధానము లోన్లు తీసుకున్నప్పుడు పాటించవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి .శంకరనారాయణ అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్. పద్మావతి కామర్స్ అధ్యాపకులు కే లలితబాయి, బి. సంతోషి పట్నాయక్, యు. పావని, ఇంకా విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడాకారులులకు అన్ని విధాలుగా ఆడుకుంటాం

**:తెలుగు యువత అధ్యక్షులు పిల్ల నంద కిషోర్**



సారవకోట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం తొగిరి గ్రామ యూత్ కి వాలీబాల్,నెట్ తన సొంత నిధులతో అందచేసిన తెలుగుయువత అధ్యక్షులు పిళ్ళా నందకిషోర్. ఈ సందర్భంగా తొగిరి యూత్ క్రీడలకు అన్ని విధాలుగా నా ప్రోత్సాహం మీకు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేస్తూ మన గ్రామానికి మీరు మరింత మంచి పేరు తేవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## బలద గ్రామ వాలంటరీ జడ్డు ఉషారాణి ది హత్యా? ఆత్మహత్యా?

**- ఒడిశా గజపతి జిల్లా కాశీనగర్ సమితి మిలాగాం**

**- జీడితోటల్లో పడి ఉన్న శవం**



కొత్తూరు, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఒడిశా గజపతి జిల్లా కాశీనగర్ సమితి మిలాగాం జీడితోటలో అను మానాస్పద స్థితిలో 35 ఏండ్ల వయస్సు కలిగిన మహిళ శవం కాశీనగర్ పోలీసులు కనుగొన్నారు. ఆమెది కొత్తూరు మండలం బలద గ్రామం జడ్డు ఉషారాణి దిగా గుర్తించారు. ఈమె బలద గ్రామ వాలంటీర్ గా పనిచేస్తుంది. ఐతే ఈమెను ఎవరైనా హత్య చేశారా లేదా ఆత్మ హత్య చేసుకొందా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.ఒడిశా కాశీనగర్ పోలీసులకు అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం శవాన్ని పోస్ట్ మార్టం కోసం ఒడిశా గజపతి జిల్లా కేంద్రానికి తరలించారు. ఆమె కు భర్త రామారావు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. పెద్దపాప సంధ్య ఇంటర్మీడియట్, చిన పాప పదివతరగతి చదువు తున్నారు. మృతురాలు గ్రామ వాలంటీర్ గా పనిచే స్తుంది. వాలంటీర్ ఉషారాణి మృతిపై పలుఅనుమానాలు గ్రామంలో వ్యక్తమౌతు న్నాయి. అక్రమసంభందం మే మృతికి కారణమని తెలుస్తోంది. అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తో ఆమెకు గత కొంత కాలం నుండి అక్రమ సంభందం ఉందని, ఇద్దరి మధ్య వివాదాలు మృతి కారణమన్న వార్తలు విన్పిస్తున్నాయి. మృతురాలు మెడ చుట్టూ తీవ్ర గాయాలు ఉన్నాయి.

# రెవెన్యూ సిబ్బంది రక్షణకు ప్రత్యేక చర్యలు

## రూరల్ తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన శివన్నారాయణ



ఆరిలోవ, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : రూరల్ తహసీల్దార్ ఎన్.శివన్నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2017 బ్యాచ్ కి చెందిన ఈయన గతంలో విజయనగరం జిల్లా గరివిడి, మన్యం జిల్లా పార్వతీపురంలో పనిచే శారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సనపల రమణయ్య హత్యకు గురైన విషయం విధితమే. ఎన్నికల బదిలీలలో భాగంగా రమణయ్యను బొండపల్లి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎన్.శ్రీమన్నారాయణను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే సహించేది లేదని తెలిపారు. హెూదాలకు సంబంధించిన వారు రక్తసంబంధీకు లు మాత్రమే కలవాలని తెలిపారు. ఎటువంటి మధ్య వ్యక్తులను ఆఫీసులోకి అనుమతించమని తెలిపారు.

## 46వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సతీష్



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు లో శ్రామికనగర్ లో కొండవాలు ప్రాంతాల్లో స్థానికుల వినతి మేరకు మెట్లు, డ్రైనేజి, రోడ్లు పనులకు 10లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ బుధవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కటుమూరి సతీష్ మాట్లాడుతూ 46వ వార్డుకు సంబంధించిన ఇప్పటికే 80 శాతం అభివృద్ధి పనులు జీవీఎంసీ నిధులతో పూర్తిచేసి నట్లు చెప్పారు.మరో 6కోట్ల రూపాయల త్వరలో జీవీఎంసీ నిధులతో ఇక్కడి కస్తూరినగర్ ,లక్ష్మినారాయణ పురం,ప్రాంతంలో డ్రైనేజి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శాంతినగర్ లో వార్డు సచివాలయకూడా సుమారు 2కోట్ల రూపాయల తో అభివ9 చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో అఫ్సన్ సభ్యులు సేనాపతి అప్పారావు, శ్రామికనగర్ అధ్యక్షులు సింగంపల్లి రామారావు, ఎస్ రామారావు, బి గోవింద, కృష్ణ, గబ్బరపు అప్పారావు,బొట్టా రాజు,బి వి నారాయణరెడ్డి, జల్లి రెడ్డి,ఎం వి రమణ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : విశాఖ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 47 వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్,సంజీవయ్య కొలని, బాబు జగజీవన్ రావ్ నగర్ తదితర కొండవాలు ప్రాంతాల్లో 88.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సామాజిక భవనం ఆధునికరణ సి సీ రోడ్స్,ప్రధాన వరదనీటి కాలువలకు నిర్మాణ పనులకు 47 వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ శ్రీమతి గొల గాని హరి వెంకట కుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గడిచిన నాల్గున్నరా సంవత్సరాల పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి వార్డుల వారీగా పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడంతోపాటుగా ఆయా వార్డుల్లో పూర్తిస్థాయి లో మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించారని గుర్తు చేశారు. అదేవిధంగా సచివాలయం వ్యవస్థను స్థాపించి రోజుల వ్యవధిలోనే ప్రజల సమస్యలు పరిష్కార దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని అన్నారు. ప్రజా ప్రతినిధులు సైతం ప్రజల మధ్యనే ఉండే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ఆయా సమస్యలను గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగామని అన్నారు.ఈ కార్యక్రమంలో వసంతల అప్పారావు, గురవో జీ, కృప, సురేష్, కనకరాజు, చందు, సాయి, వాసు, రమేష్, నర్సింగ్, లక్ష్మణ, రాఘవులు, జగజ్జీవన్ రావు, నాగేశ్వరరావు, కృష్ణ, రవీంద్రబాబు, జై కుమార్ , హరి, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 47 వ వార్డులో రూ. 88.45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం,ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 5 వ జోన్ 47 వ వార్డు పరిధిలోని బాబు జగ్గజీవన్ నగర్, రాంజీ ఎస్టేట్, సంజీవయ్య కాలనీ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 88.45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతుందని, అందులో భాగంగా 47 వ వార్డు పరిధిలోని బాబు జగ్గజీవన్ నగర్ లో సుమారు 27.15 లక్షల రూపాయలు వ్యయంతో సామాజిక భవనం ఆధునీకరణ, సిసి రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు, రాంజీ ఎస్టేట్ నందు సుమారు 39.60 లక్షల రూపాయల వ్యయంతో ప్రధాన వరద నీటి కాలువల నిర్మాణ పనులకు, సంజీవయ్య కాలనీ - 2 నందు సుమారు 18.70 లక్షల రూపాయల వ్యయంతో సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం తోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామన్నారు. తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం మొదలైన ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ తహశీల్దార్ కార్యాలయం వద్ద పోలీసు సెక్యూరిటీకి నిర్ణయం

### కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందిలో ధైర్యం నింపిన జిల్లా కలెక్టర్

### కార్యాలయ పనుల నిమిత్తం ఎవరినీ ఇంటికి ఆహ్వానించవద్దని హితవు



విశాఖపట్నం,ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : జిల్లాలో పని చేసే రెవెన్యూ సిబ్బంది రక్షణకు పూర్తిస్థాయిలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని.. అందరూ ధైర్యంగా విధులు నిర్వహించే విధంగా పని వాతావరణాన్ని కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున భరోసా ఇచ్చారు. దీనిలో భాగంగా గ్రామీణ తహశీల్దార్ కార్యాలయ వద్ద నిత్యం పోలీసు సెక్యూరిటీ ఉండేలా నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే కార్యాలయ అభివృద్ధి నిమిత్తం రూ.5 లక్షలు కేటాయించామని, వాటిలో కొంత మొత్తం వినియోగించి కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇటీవల గ్రామీణ తహశీల్దార్ కార్యాలయ పరిధిలో జరిగిన ఘటన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవో భాస్కర్ రెడ్డిలతో కలిసి గ్రామీణ తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. కార్యాలయ అధికారులు, వీఆర్వోలు, సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విధుల నిర్వహణలో అప్పుడప్పుడు క్లిష్టమైన పరిస్థితులు ఎదురవుతాయని వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అధికారులు, ఎట్టి పరిస్థితిల్లోనూ భయపడవద్దని సిబ్బందిలో ధైర్యం నింపారు.జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలతో కలిసి కార్యాలయాన్ని సందర్శించిన ఆయన కాసేపు రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు. తాజా ఘటనలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, కర్తవ్యాలను విధిగా నిర్వహించాలని చెప్పారు. కార్యాలయ పనుల నిమిత్తం ఎవరినీ ఇంటికి ఆహ్వానించవద్దని హితవు పలికారు. గ్రామీణ పరిధిలో జరిగే కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పూర్తి స్థాయి రక్షణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వీర్వోలంతా ఒక చోట విధులు నిర్వహించుకునేందుకు అనువుగా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే కార్యాలయానికి ఆధునికీకరణ పనులు చేపతామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. కార్యాలయ సందర్శన అనంతరం స్థానిక మీడియాతో కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల జరిగిన పరిణామాలపై స్పందించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారా స్విమ్మింగ్ పోటీలలో దివ్యాంగులు తమ సత్తా చాటాలి

### రాష్ట్రస్థాయి 5 వ పారా స్విమ్మింగ్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లిఖార్జున



.విశాఖపట్నం,ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : విశాఖపట్నం వేదికగా రైల్వే ఆర్.ఆర్ ఆక్వా స్విమ్మింగ్ పూల్ నందు ఈ నెల 21 తేదీ నుంచి ప్రారంభం కానున్న 5 వ రాష్ట్ర పారా స్విమ్మింగ్ పోటీల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లిఖార్జున బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆర్.ఆర్ ఆక్వా స్విమ్మింగ్ పూల్ రైల్వే స్టేషన్ మరియు బ్రహ్మకుమారి స్పోర్ట్స్ వింగ్ విశాఖపట్నం వారి కలయికతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీలకు దివ్యాంగ పారా క్రీడాకారులు అన్ని జిల్లాల వారు పాల్గొని మీ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పారా స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్ర స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనే పారా దివ్యాంగ క్రీడాకారులు ఈ క్రింద ఇవ్వబడిన 7013569514, 9390131777 నంబర్లకు సంప్రదించి వెంటనే మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్ గౌడ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి రామస్వామి, బ్రహ్మకుమారి సిస్టర్ రామేశ్వరి, జిల్లా దివ్యంగుల అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, జిల్లా ఆమెచూర్ ఏక్వాటిక్ అసోసియేషన్ ట్రెజరర్ రఘునాథ రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ లక్ష్మణ్ , భవేరా గణేష్ టి ఉదయ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## జోరుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు



భీమిలి ఫిబ్రవరి 7 ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సాగుతోంది 2024 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదును ఇప్పటికే ప్రారంభించారు.మంగళవారం తగరపువలస ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో భీమిలి, తగరపువలస ఆనందపురం ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. వారందరికీ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగధామంలు గుర్తింపు కార్డులు, వాహన స్టిక్కర్లను అందజేశారు. ఈ సందర్భంగా పి. నారాయణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కృషి ఫలితంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు.ఇప్పటికే అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు అందజేసినట్లు పేర్కొన్నారు.ఇంకా మిగిలిపోయిన వాళ్ళందరికీ ఆయా ప్రయోజనాలు చేకూరేలా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలి

### - జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ .



.విశాఖపట్నం,ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలు సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ తూర్పునియోజకవర్గం సంబంధించి ఏఈఆర్వోలు, సెక్టోరియల్ అధికారులు, సూపర్వైసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో దివ్యాంగులకు ర్యాంపులు తప్పక ఉండాలని అన్నారు. అదేవిదంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు . పోలింగ్ కేంద్రాల బయట ఆయా కేంద్రం వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు . ప్రతి పోలింగ్ కేంద్రాన్ని బీఎల్వోలతో కలిసి తనిఖీ చేయాలన్నారు . 10 కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్న ఇండ్లను పరిశీలించాలని పేర్కొన్నారు. చేరికలు , తొలగింపులు చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. జనవరి 5 తరవాత అందిన ప్రతి ఫారం ను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల అశ్రద్ధ వహించరాదని సిబ్బందికి తెలిపారు.

ఓటరు జాబితాలో సమస్యలు ఉంటె తెలపండి: జాయింట్ కలెక్టర్.

ఓటరు జాబితాలో సమస్యలు, అదేవిదంగా పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నా తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులని జాయింట్ కలెక్టర్ కోరారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తూర్పు నియోజకవర్గం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. అన్ని కేంద్రాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల కనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , ఏఈఆర్వోలు, సెక్టోరియల్ అధికారులు, సూపర్వైసర్లు , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## యోగా, ప్రకృతి చికిత్సతోనే సంపూర్ణ ఆరోగ్యం

### పౌష్టికాహార నిపుణులు డాక్టర్ జాహ్నవి

### డైట్ థెరపీ, యోగా చికిత్స, జీవిన విధానం, నేచురోపతితో ఆరోగ్యం బాగుబాగు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: 'ఆరోగ్యమే మహా భాగ్యం' అంటారు పెద్దలు. మన శరీరంలో కోట్లాది జీవకణాలుంటాయి. ఆ కణాలు శక్తివంతంగా ఉన్నప్పుడే మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి కణం సక్రమంగా పని చేసేందుకు, శక్తివంతంగా ఉండాలంటే ప్రకృతి సిద్ధమైన ఆహారమే తినాలి. కానీ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించే సమయం లేకుండా సంపాదన పైనా, నియమ విరుద్ధమైన ఆహారంపైనే చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. అందుబాట్లో ఉన్న సమాచార వ్యవస్థ కారణంగా ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ప్రకృతికి మించిన డాక్టర్ మరెవరూ ఉండరు. సరైన ఆహారం తీసుకుంటే రోగాల బారి నుంచి బయట పడొచ్చు. ప్రకృతి సిద్ధంగా పండిరచిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల మరింత మంచి పోషక పదార్థాలు మన శరీరానికి అందుతాయని ప్రముఖ పౌష్టికాహార నిపుణులు డాక్టర్ జాహ్నవి, బీఎన్‌వైఎస్, ఎండీ ఓ ప్రకటనలో సూచించారు.

### డైట్ థెరపీ

ఈ రోజుల్లో పిల్లల నుంచి పెద్దల వరకూ ఎక్కువ మందిలో కాల్షియం, విటమిన్-డీ, బీ-12 లోపం, రక్తహీనత, థైరాయిడ్, గర్భ సంచికి సంబంధించిన పీసీవోడీ తదితర సమస్యలు ఎక్కవగా తలెత్తుతున్నాయి. ఆహారంలో విటమిన్ల లోపం, తిన్న ఆహారంలో విటమిన్లను సరిగ్గా శరీరం గ్రహించక పోవడమేనని చెప్పక తప్పదు. ఈ మధ్య కాలంలో ఎక్కువ మందికి ఐరన్ లోపంతో రక్తలేమి ఏర్పడుతోంది. దానికి నివారణగా ఆహారంలో మునగాకు, బెల్లం, మెంతి కూర, కరివేపాకు లాంటి ఐరెన్ ఎక్కువగా కలిగిన ఆహారంతో పాటు నిమ్మ, బత్తాయి, ఉసిరి వంటి విటమిన్%--%సీ ఉన్న ఆహారం తీసుకుంటే వాటిలో ఐరన్‌ను శరీరం సక్రమంగా గ్రహిస్తుందని డాక్టర్ జాహ్నవి సూచించారు. కాల్షియం లోపం వల్ల ఎముకల అరుగుదల, ఆర్థటటిస్ లాంటి సమస్యలెదురవుతున్నాయి. విటమిన్%--%డీ లోపమే దీనికి కారణం. కాల్షియం ఎక్కువగా ఉన్న మునగాకు, నువ్వులు, రాగులు, దేశీ ఆవు పాలు వంటివి తీసుకోవాలి. అదే విధంగా నువ్వుల నూనెను ఒంటికి కూడా రాసుకోవచ్చు. ఎండలో కనీసం 20నిమిషాలు నిల్చుంటే మన శరీరం కాల్షియంను గ్రహిస్తుంది. ఎండిన పుట్ట గొడుగు, గుడ్డులోని సొన, ఆవు పాల ద్వారా డీ విటమిన్ అందుతుంది. పీచు ఎక్కువగా కలిగిన తృణ ధాన్యాల్ని తీసుకోవాలి. బాక్టీరియాను నియంత్రించడంలో ఇవి ఉపయోగపడతాయి. ఆహారమే ఔషధంగా పని చేయాలంటే ఇవన్నీ పాటించాలి. శరీరంలో మలినాల్ని తొలగించేందుకు యోగా వంటివి ఆచరించాలి.



### యోగ చికిత్స

అనేక నిరౌషధ వైద్య విధానాల్లో శ్రేష్టమైనది యోగ చికిత్స. వివిధ పద్ధతుల ద్వారా శరీరంలోని దోషాల్ని పోగొట్టుకుని, సమతుల్య ఆరోగ్యం పొందొచ్చు. యోగా వల్ల శరీరానికి, మనస్సుకు ప్రశాంతతనిస్తుంది. యోగా చికిత్స ద్వారా ఇవన్నీ పొందొచ్చు. ఆరోగ్యానికి ఆహార, విహార, వ్యవహారాల్లో సమతుల్యతే కారణం. సరైన సమయానికి, ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు శరీరానికి అవసరమైన నిద్ర కూడా ప్రధానమైంది. మనిషి ఆరు నుంచి 8గంటలు సరైన నిద్ర పోవడం వల్ల మనిషి మిగిలిన సమయం సక్రమంగా పని చేయగలుగుతాడని డాక్టర్ జాహ్నవి స్పష్టం చేశారు. మన ఆలోచనా విధానమే మన జీవిన విధానంగా ఆమె అభివర్ణించారు. సరైన ఆలోచనా విధానం, శారీరక శ్రమ, రోజువారీ వ్యాయామం మంచి ఆరోగ్యానికి కీలక పాత్ర వహిస్తాయని బియ్యం, మాంసాహారం, మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల వాడకం పెరిగిపోతుండడం వల్ల అంతా అనారోగ్యపాలవుతున్నారు.

### నేచురోపతి

సాధారణంగా ప్రకృతి వైద్యం అంటే శరీరానికి కలిగే నొప్పులను నివారించడం కోసం, బరువు తగ్గించుకోవడం కోసం మాత్రమే ఉపయోగపడుతుందని అంతా అనుకుంటారు. కానీ అది ఒక జీవన విధానమని చాలామందికి తెలియదు. ప్రకృతి తనలో ఉన్న మంచినంతా ఒక వరప్రసాదంగా మానవాళికి అందించిన ఒక దివ్య మార్గం ఈ ప్రకృతి చికిత్స. శరీరానికొచ్చే వ్యాధుల్ని పంచ మహా భూతాల ద్వారా నివారణ చేయడమే ప్రకృతి చికిత్సా విధానం. ప్రకృతి ధర్మాల్ని ఆచరిస్తూ ఔషధం వాడకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ఈ వైద్యంలోని రహస్యం. ఆరోగ్యవంతమైన అలవాట్ల ద్వారా, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా, సరైన వ్యాయామం ద్వారా కూడా రోగాలు దరికి చేరకుండా చూసుకోవచ్చు. యోగా, ప్రకృతి చికిత్స ద్వారా శరీరాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చునని డాక్టర్ జాహ్నవి సూచించారు. ప్రకృతిలో భాగమైన మనిషి ప్రకృతికి భారం కాకుండా హాని కలిగించకుండా జీవిస్తే సమస్త జీవకోటి క్షేమంగా ఆరోగ్యంగా జీవించగలుగుతుంది. నిత్యం కొంత సమయం కేటాయిస్తూ ప్రకృతితో మమేకమై, చెట్లు, మొక్కల మధ్య గడుపుతూ ఇంట్లో పిల్లలకు కూడా వారి దినచర్యలో దీనిని భాగమయ్యేలా చూడాలి. మన చుట్టూ ఉన్న ప్రకృతి వనరులు, దివ్య ఔషధాలను ఉపయోగించుకుని అత్యంత సులభంగా ఆరోగ్యాన్ని పొందవచ్చని డాక్టర్ జాహ్నవి సూచించారు

### 10 నుంచి 4 రోజుల

## ప్రత్యేక ఆయుర్వేద శిబిరం



.విశాఖపట్నం,ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ :ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు ఫిబ్రవరి 10,11,12,13 తేదీల్లో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ నాలుగు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.చర్మ వ్యాధులు, ఆర్థరైటిస్, సైనసైటిస్, పోరియాసిస్, వత్తిడి, ఈ ఎన్ టి సమస్యలు, హైపర్ టెన్షన్ (ఆందోళన) , ఆర్థరైటీస్ (కీళ్ళ వ్యాధులు ), నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళి నగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 7675861446 లేదా ల్యాండ్ లైన్ లో 0891-2568264 నెంబర్ లో సంప్రదించవచ్చునన్నారు.

### ఎనిమిది నుండి వేదమాత గాయిత్రి దేవి

## ఆలయ పదకొండవ వార్షికోత్సవం



పద్మనాభం, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్: మండలంలో లింగన్నపేట గ్రామంలో కొలువు దీరిన వేదమాత గాయత్రి దేవి ఆలయ వార్షికోత్సవం ఈనెల ఎనిమిదవ తేదీ నుండి పది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి రామకృష్ణానందా తెలిపారు. లింగన్నపేట గ్రామ ప్రజలు, భక్తులు సహకారంతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుగుతుందని ఆయన అన్నారు. ఎనిమిదన మద్యాహ్నం గాయత్రిదేవి, లలితాదేవి,దుర్గాదేవి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు,తొమ్మిదిన ఉదయం పది గంట్ల నుండి108 సార్లు కనక దారాస్తోత్తర పారాయణం , పదిన అమ్మవార్లకి పంచామృత అభిషేకాలు, అనంతరం దత్తాత్రేయ స్వామి ,అనఘాదేవిల కళ్యాణంను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరు కావాలని కోరారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయయ్యాయని అన్నారు

## ఈఆర్ఓ మాత్రమే ఓట్ల తొలగింపు చేస్తారు

### -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 7, మేజర్ న్యూస్ :ఇకపై ఓట్ల తొలగింపు అధికారం ఈ ఆర్ ఓకు మాత్రమే ఉంటుందని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల నమోదుల పై వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తల ననుసరించి వీఆర్వోలు, సంబంధిత అధికారులకు షోకాస్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో 594 ప్రాంతాలలో ఈవీఎంల ప్రదర్శన వాటిని ఎలా వాడాలో తెలియపరచడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 26, 783 మంది ఓటర్లు ఈవీఎంల పరిశీలన, ఓటింగ్ విధానం నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ బి.దయానిధి ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి డిటి రవికుమార్ ఎస్.ఏ. తులసీరామ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కే హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ) కొల్లి రావు (ఆమ్ ఆద్మీ) పి.నాగేశ్వరరావు (బిజెపి) తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడు దర్శనానికి తరలి వెళ్లిన భక్తులు



దేవరాపల్లి, ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన 96 మంది శ్రీరాముడి భక్తులు ఆ గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో ఇటీవల అయోధ్య రాముడు దర్శనానికి భక్తజనం తరలి వెళ్లి శ్రీరాముని దర్శించుకున్నామని ఆ భక్తులంతా ఆనందం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో శ్రీరాముని దర్శనం మరుపురానిదని ఈ దేవాలయం దర్శనానికి వెళ్లిన భక్తులు ఆనందం ఆనందం ఆనంద రాముడు దర్శనమంటూ రామ నామ భజన తో స్వగ్రామం చేరుకున్నారు.

# కులగణన"గడువు"పెంపు

## 12వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ



గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మంగా చేపట్టిన కులగణన కార్యక్రమంకు సంబంధించి ప్రస్తుతం ఉన్నతాధికారులు గడువును పొడిగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగం ముఖ్య కార్యదర్శి ఎం గిరిజా శంకర్ ఉత్తర్వులు జారీ చేశా రు. ప్రస్తుతం మండల పరిధి లోని ఆయా గ్రామాల సచివా లయ పరిధిలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వాలం టీర్లు కులగణన సర్వే చేపడు తున్నారు. ప్రస్తుతం వాలంటీర్లు సర్వే చేపడుతున్నప్పటికీ ఉపా ధి కోసం తాత్కాలికంగా వలస వెళ్లిన వారు,వైద్య సహాయం నిమిత్తం ఆసుపత్రికి వెళ్ళిన వారి కోసం సమాచారం సేకరించేందుకు గడువు అవసరమని ఉన్నతాధికారులు భావించారు. ఈనేపథ్యంలోనే మరికొంత గడువు ఇచ్చారు. ఈనెల 12వ తేదీ లోగా గ్రామ సచివాలయాల పరిధిలో నూటికి నూరు శాతం కులగణ న పూర్తి చేయాల్సి ఉంది. 17వ తేదీ లోగా కులగనన కు అందుబాటులో లేని వారు గ్రామ సచివాలయాల్లో సమాచారం ఇచ్చేయాల చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీ లోపు కులగలను వివరాలు పునః పరిశీలన పూర్తి చేసి గ్రామ సచివాలయాలకు అందజే యాల్సి ఉందని ఉన్నతాధికా రులు స్థానిక అధికారులకు సూచించారు

## ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్లు సకాలంలో పూర్తిచేయాలి

### రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలించిన తహసిల్దార్ కె జయ

### రిజిస్ట్రేషన్లుప్రక్రియను సకాలంలోపూర్తిచేయాలి



గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్: రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలం దరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా పట్టాలు మంజూరు చేసిన వారికి త్వరితగతిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని మండల తహ సిల్దార్ కె జయ వెల్లడించారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సచివాలయంలో బుధ వారం ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రి యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కు సంబంధించి తహసిల్దార్ కె జయ సచివా లయ సిబ్బందికి తగు సూచ నలు సలహాలు అందజేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లా డుతూ గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిన మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను గ్రామ సచివాలయ సిబ్బంది నిర్దే శించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నా రు. ఈసందర్భంగా రిజిస్ట్రేషన్ స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సౌక ర్యార్థం ప్రభుత్వ ఆదేశాలు, సూచనల మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పల పెద కోటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారి మాద లింగి ధనుంజయరావు, వాలం టీర్లు ముడిలి శంకర్రావు తది తరులు పాల్గొన్నారు

## డివార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

### రావివలసవైద్యాధికారిడాక్టర్ కార్తీక్ వెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్:పిల్లల్లో రక్తహీనత, వివిధ రకాల అనారోగ్యానికి కారణమవుతున్న నులిపురు గులను నిర్మూలించేందుకు ఈ నెల 9వ తేదీన టాబ్లెట్లను పంపిణీ చేయనున్నామని మండల పరిధిలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ వెల్లడించారు. ఈనెల 9వ తేదీన జరిగిన జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా బుధ వారం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. పిల్లలందరిచేత ఒకేరోజు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను వేయించడం జరుగుతుందన్నారు. అదే విధముగా ఒక సంవత్సరం వయసు నుంచి 19 ఏళ్ల వయసు వరకూ అందరిచేత ఈ మాత్రలను వైద్యాధికారుల సూచనల మేరకు వేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో నులిపు రుగులు వల్ల కలిగే అనర్థాలపై ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగింద న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలల్లో చదువు తున్న పిల్లలందరి చేత ఆరోజు మధ్యాహ్నం భోజనం తరు వాత ఒకేసారి ఈమాత్రలను మ్రింగించాలని సూచించారు. మాత్రల వినియోగంపై ముందు గానే అవగాహన కల్పించాలని ఇప్పటికే వైద్య సిబ్బందికి తెలియజేశామని డాక్టర్ కార్తీక్ తెలిపారు

## గ్రూప్ 2 ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందించిన జడ్పీ చైర్మన్



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 7,మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి గారి సూచ నలతో రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 పరీక్షకు చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం విజయనగరం జిల్లా బిసి స్టడీ సర్కిల్ ద్వారా డిసెంబర్ 28 నుండి ఫిబ్రవరి 24 వరకు (50 రోజులు) ఎంపిక కాబడిన 80 విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. ఇందులో భాగంగా స్టడీ మెటీరియల్ లేని 44 మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ నిధుల నుండి ఉచితంగా గ్రూప్-2 సంబంధిత స్టడీ మెటీరియల్ను సమకూర్చి.. వారికి ఈ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) , జడ్పీ సీఈఓ రాజకుమార్ అందజేశారు. దాంతోపాటు గ్రూప్ 2 పరీక్షకు హాజరైనంతవరకు శిక్షణ పొందుతున్న విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనం తో పాటు సాయంత్రం స్నాక్స్ జిల్లా పరిషత్ నిధుల నుంచి సమకూర్చాలని జెడ్పీ సీఈఓ కి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) దేశించారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

### విజయనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పూసపాటి అదితి గజపతి రాజు.

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 7,మేజర్‌న్యూస్: బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగాబుధవారం విజయనగరం పట్టణం 35వ మరియు 36వ డివిజన్ లలో వీటీ అగ్రహారం రొంగలి వీధి, యాత వీధి, గొల్ల వీధి, పెద్ద వీధి, ఎస్సి కోలనీ, గాంధీ నగర్, సోములు వీధి మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిచేదని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే కడుపునింపితే, జగన్ వచ్చాక అన్నా క్యాంటీన్ లను ఎత్తేసి పేదవారి కడుపు కొట్టాడని, చంద్రన్న భీమా, పండుగ కానుకలు వంటి పలు సంక్షేమ పథకాలను ఎత్తివేసి జగన్ తన సైకో పాలన బుద్ది ని చూపించారని, అందుకే ప్రజలు ఈ సైకో పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడటానికి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధమయ్యారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రొంగలి రామారావు,పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, రాష్ట్ర నాయకులు కర్రోతు వెంకట నరసింగ రావు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి

### ఎంపీడీవో సూర్యనారాయణ వెల్లడి

### రావివలసలో పారిశుధ్యం పనులు పరిశీలించినఎంపీడీవో

గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండలపరిధిలోని రావివలస గ్రామంలో చేపడుతున్న పారి శుధ్యం పనులను బుధవారం మండల ఈవోపీఆర్డిఎల్ గోపాలరావు,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నాలి అర్జున్ రావు తో కలిసి పరిశీ లించారు. ఈసందర్భంగా పారిశుద్ధ్యం మరియు త్రాగు నీటిపై గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరా వుకు ఎంపీడీవో సూర్యనారా యణ తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గ్రామపంచాయతీల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశు ధ్య మెరు గుపరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రావివల స గ్రామంలో ప్రధాన వీధిలో చేపడుతున్న పారిశుధ్యం పనులను పరిశీలించారు. అదేవిధంగా



గ్రామ పంచాయితీ లల్లో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శు లకు సూచించారు. కాలువల్లో తొలగించిన పూడికలను ఎప్పటికప్పుడు ట్రాక్టర్లతో గ్రామం చివరకు తరలిం చాలన్నారు. పూడికలు తొల గించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ వేయిం చాలని ఎంపీడీవో సూర్య నారాయణ పేర్కొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



గుర్ల, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: అభివృద్ధి పనులకు అందరూ సహకరిం చాలని గ్రామ సర్పంచ్ ప్రతినిధి రెడ్డి అప్పల నరసయ్య అన్నారు. బుధవారం గుజ్జింగివలస గ్రామంలో రోడ్డు శంకు స్థాపన నిర్వహించారు ఈ కార్యక్రమానికి గూడెం సొసైటీ అధ్యక్షులు రెడ్డి మురళి ఎంపిటిసి సభ్యులు సంధ్య వైయస్సార్ పార్టీ నాయకులు అప్పలరాజు వి సూర్యనా రాయణ గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధిమాట్లా డుతూ గ్రామ అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు సంక్షేమం అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఎంపిటిసి సభ్యురాలు సంధ్య తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం ఉద్యోగులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు దీకొని మహిళా మృతి



కొత్తవలస ఫిబ్రవరి7, మేజర్ న్యూస్:మండలం చింతలపాలెం సమీపంలోని అరకు విశాఖపట్నం రహదారిలో ఆర్టీసీ బస్సు డీకొట్టడం తో మహిళా మృతి. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. 202 కాలనీకి చెందిన. పెన్నింటి లక్ష్మి. సన్యాసిరావు దంపతులు. కూలీనాలి చేసికొని జీవనం చాగిస్తున్నారు. వారికీ 4గురురు సంతానం వారిలో 2ఆడపిల్లలు 2 మగపిల్లలు. ఎప్పటిలాగే త కూలి పని నిమిత్తం తన నివాసం నుండి తాపీ మేస్త్రి పనికి మేస్త్రితో కలిసి ద్విచక్ర వాహనం పై బయలుదేరారు ఈ క్రమంలో చింతలపాలెం పంచాయతీ తడివాణిపాలెం సమీపంలో శృంగవరపుకోట డిపో కు చె%శీ%దిన ఆర్ టి సి బస్సు వెనుక నుండి బలంగా ఢీ కొనడంతో మహిళా రోడ్డు పై పడడం తో వెనుక చక్రం తలపై వెళ్ళాడం తో ఆమె ఎక్కడకక్కడే మృతి చెందింది. ఈవిషయాన్ని స్వగ్రామం 202 కాలనీకి చామాచారం అందడంతో తండోప తండాలకు గా ప్రజలు చేరుకొని బోరున విలపించారు. కుటుంబ సభ్యులు పోషించిన వ్యక్తి మరణించడంతో కుటుంబ పరిస్థితి ఏమిటో అని బోరున విలపించారు. ఈ సమాచారం తెలుసుకున్న కొత్తవలస సిఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఈ సంఘటన ఎలా జరిగింది అనే విషయంపై అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట సి హెచ్ సి కి తరలించారు .భర్త సన్యాసిరావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

## నీరు ఎలా వెళ్ళేది



గుర్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: మండలంలో గూడెం జంక్షన్ నుంచి పాల వలస వెళ్లే గడిగడ్డ రిజర్వాయర్ కాలువ పూర్తిగా పూడిక తీత లేక కాలువ శిధిలావస్థకు చేరింది. కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయింది కనీసం అధికారులు పట్టించుకోకపోవడంతో చుక్కా నీరు కూడా వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. రైతులు అధికారులకు ప్రజాప్రతినిధులకు పలుసార్లు చెప్పిన కనీసం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. ఈ కాలువ పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేస్తే సుమారు 200 ఎకరాలకు సాగునీరు పుష్కంగా అందే అవకాశం ఉంది. పాలవలస నక్కల పేట నల్లచెరువు గూడెం పి ఆర్ పేట కలవచర్ల గోశాల తదితర గ్రామాలకు సాగునీరు పుష్కలంగా అందే అవకాశం ఉంది ఎప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఈ కాలువను శుభ్రం చేస్తారని రైతుల కోరుతున్నారు

## కనీసవేతనంగిట్టుబాటు అయ్యేలాచర్యలుచేపట్టాలి

### ఎంపీడీవోసూర్యనారాయణ వెల్లడి

### అధికసంఖ్యలో వేతనదారులు పనుల్లో పాల్గొనాలి

### సాంకేతికసహాయకులకు దిశనిర్దేశంచేసినఎంపిడివో

గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీసవేతనం తగ్గ కుండా సాంకేతిక సహాయకులు కొలతలు ఇచ్చిపనులు చేయిం చాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ అధికా రులకు దిశ నిర్దేశం చేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు మరియు క్షేత్రసహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడు తూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీపథకం అధికారులు ముందుగా కొలతలు ఇచ్చిన అనంతరం పనులు చేయించా లని ఈసందర్భంగా అధికారు లకు సూచించారు. వేతనదా రులకు విధిగావేతనం గిట్టు బాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీప థకం పనుల్లో అధిక సంఖ్యలో వేతనదారులు పాల్గొనేలా చర్యలుచేపట్టాల్సి ఉందని ఈసందర్భంగా క్షేత్ర సహాయ కులకు దిశ నిర్దేశం చేశారు. ఉపాధిహామీపథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించి ఎన్ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మస్టర్ లలో



అటెండెన్స్ వేయాల్సి ఉం దన్నారు. అదేవిధంగాపనులు జరిగిన వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాల్సి ఉందని తద్వారాసకాలంలో వేతనాలు చెల్లింపులకు అవకాశంఉం టుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల,మర్రాపు భూలక్ష్మి, ఎస్ పద్మ, మరిశర్ల హరికృష్ణ, ఎం ఉమామహేశ్వరి, క్షేత్ర సహాయకులు మర్రాపు శంకరరావు,నల్ల సూర్యనారా యణ, అల్లు అశోక్ కుమార్, బొద్దాన శంకరరావు, నగిరెడ్డి ఆదినారాయన,గాడి వెంకట నాయుడు, కె కృష్ణకుమారి, మామిడి అరుణ, గుంట్రేడ్డి కళ్యాణి, బొచ్చ లలిత, తెర్లి చిన్నమ్మలు,తదితరులు ఉన్నా రు

## రావుపల్లి సచివాలయంను పరిశీలించిన ఎంపీడీవో

### మెరుగైనసేవలందించాలి

### ఎంపీడీవో సూర్యనారాయణ వెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీ సచివాలయమును బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ పరిశీలించారు. ఈసందర్భంగా సచివాలయానికి సంబం ధిం చిన పలురికార్డులను పరిశీ లించడంతో పాటు విధుల నిర్వహణకు సంబంధించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పథకాలు తదితర వాటిని ప్రజలకు సకాలంలో అందించాలని ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు తెలియజేసిన సమ స్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. సమ స్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై తగు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం ఏవో నాలి అర్జునరావు, గ్రామపం చాయతీ కార్యదర్శి బలగ వెంకట సాయికృష్ణ తదితరులు వున్నారు.

## రూ. 7405.51 కోట్ల తో జిల్లా పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్



విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 07 : (మేజర్ న్యూస్ ):జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణభివృద్ధి బ్యాంకు(నాబార్డ్ )వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన జిల్లా పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను రూ. 7405.51 కోట్లతో డిసిసి సమావేశం లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆమోదం తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలసీలను మరియు జాతీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల సమన్వయం తో రూపొందించిన పి ఎల్ పి ని కలెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం నిర్వహించిన డిసిసి సమావేశంలో కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాకు సంబంధించి, ప్రాధాన్యతా విభాగంలో 2024-25 ఆర్థిక సంవత్సరం లో క్రెడిట్ పొటెన్షియల్ క్రింద వ్యవసాయ ఇతర రంగాలకు అంచనా వేయబడిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కు రూ. 3929.13 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ 675.32 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలకోసం రూ. 83.29 కోట్ల రూపాయలను అంచనా వేయడం జరిగిందన్నారు. వ్యవసాయం అనుబంధ కార్యకలాపాలకు 41.25 కోట్లు, క్రెడిట్ పొటెన్షియల్ ఫర్ అగ్రికల్చర్ కు 4728.99కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు 899.60 కోట్ల, ఎగుమతి క్రెడిట్ 4.48 కోట్ల కు అంచనాలు వేయడం జరిగిందన్నారు. విద్య కు రూ. 47.79కోట్లు, హౌసింగ్ కు 502.04 కోట్లు, బ్యాంక్ క్రెడిట్‌తో కూడిన సామాజిక మౌలిక సదుపాయాలు 8.35 కోట్లు, %×% పునరుత్పాదక శక్తి 4.27కోట్లు, డ్వాక్రా సంఘాలు, అసంఘటిత రంగం 1210.00కోట్లు మొత్తం ప్రాధాన్యత రంగంకు రూ. 7405.52 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఆదాయాలకు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కార్యక్రమాలకు బ్యాంకులు ఆర్థిక సహాయం అందించి రైతులకు మెరుగైన ఆదాయము జీవనోపాధి కల్పించాలని బ్యాంకులకు సూచించారు. అంతకు ముందు పలు సంక్షేమ కార్యక్రమాలకు బ్యాంకు లు అందిస్తున్న రుణాల పై శాఖల వారీగా సమీక్షించారు. జగనన్న తోడు 9 వ విడత నిధులకు డి సి సి లో ఆమోదం తెలిపారు. ఈ పథకానికి బ్యాంకు ల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, బ్యాంకర్లు లబ్దిదారుల పట్ల సానుకూల ధోరణి తో ఇందాలని తెలిపారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ కే. కార్తీక్ మాట్లాడుతూ కౌలు రైతులకు సత శాతం రుణాలు అందజేయాలని బ్యాంకర్లకు కోరారు. కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం టి.నాగార్జున, జిల్లా పి ఎల్ పి ప్రాధాన్యత ను వివరిస్తూ దేశ గ్రామీణ మరియు వ్యవసాయభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ రంగాల ప్రగతికి అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆ రంగాల అభివృద్ధి కి అందిస్తున్న మద్దతును , సమీకరిస్తున్న భౌతిక మరియు ఆర్థిక వనరుల ఆధారం గా జిల్లా కు అవసరమైన పి ఎల్ పి ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పి ఎల్ పి క్షేత్ర స్థాయి లో ఉన్న అన్ని శాఖలు అనగా లీడ్ బ్యాంకు, బ్యాంకర్లు, ఆదర్శ రైతులు వ్యవసాయ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, ఎం.ఎస్.ఎం.ఈ , జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, మెప్మా, సి పి ఓ , మరియు ఇతర ప్రాధాన్యత రంగానికి రుణాలు మంజూరు , అభివృద్ధితో అనుసంధానించబడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయం తో రూపొందించడం జరిగిందన్నారు. సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎల్.డి.ఎం శ్రీనివాస రావు, పలు బ్యాంకు లకు చెందినా అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పోర్టల్‌లో ధాన్యం, బియ్య నిల్వల నమోదు తప్పనిసరి

### వర్తకులకు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశాలు



విజయనగరంబ్యూరోఫిబ్రవరి 07 :(మేజర్ న్యూస్):కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బియ్యం, ధాన్యం హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, రైస్ మిల్లర్లు తమ వద్ద వున్న నూకలు, నాన్ బాస్మతి, వైట్ రైస్, పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం నిల్వల వివరాలను కేంద్ర ప్రభుత్వ పోర్టల్ లో ప్రతి వారం తప్పనిసరిగా నమోదు చేయాల్సి వుంటుందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ చెప్పారు. ప్రతి శుక్రవారం ఆరోజుకు తమ వ్యాపార సంస్థలో నిల్వ వివరాలను నమోదు చేయాల్సి వుంటుందని స్పష్టంచేశారు. (%evegoils.nic.in/rice/login/html%) పోర్టల్‌లో స్టాక్ వివరాలు నమోదు చేయని వ్యాపారులు, రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బియ్యం వ్యాపారులతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఈ విషయం పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తనిఖీలు చేపట్టి యీ పోర్టల్‌లో స్టాక్ వివరాలు నమోదు చేస్తున్నారో లేదో పర్యవేక్షణ చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని జె.సి. ఆదేశించారు. డి.ఎస్.ఓ. మధుసూధనరావు, రైస్ మిల్లర్లు కూడా పాల్గొన్నారు

## ఉత్సాహభరితంగా పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాల పది,ఇంటర్ తరగతుల వీడ్కోలు కార్యక్రమం.

పద్మనాభం, ఫిబ్రవరి,7,మేజర్ న్యూస్: మండలంలో కృష్ణాపురం గ్రామంలో పద్మనాభం మండల కాంప్లెక్స్ సమీపంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాల పది,ఇంటర్ తరగతుల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంను ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విద్యార్థినులు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు రకాల సాంస్కృతిక, సాంప్రదాయ, జాన పద నృత్య ప్రదర్శనలు అందరినీ ఉత్సాహపరిచాయి. అలాగే పదివ తరగతి చదువుచున్న వి.కె.పాలెం గ్రామానికి చెందిన ఎస్.స్వర్ణలత చేసిన యోగా ప్రద ర్శన ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఎంపీపీ రాంబాబు మాట్లా డుతూ ప్రతి మనిషి జీవిత విజయానికి విద్య దోహదపడుతుందని ఆయన అన్నా రు. అలాగే విద్యాభివృద్ధికి ప్రభుత్వం కూడా అధిక ప్రాధాన్యతనిస్తుతుందని అన్నా రు. అలాగే వీరి పరీక్షలకు అట్టలు, పెన్నులు, తదితర సామాగ్రిని ఆయన అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయరాలులు, సిబ్బంది